# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 15-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 284 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మహాసేన రాజేశ్ పై కొత్త కేసు

హైదరాబాద్,నవంబర్14,(నిజం చెపుతాం) దళిత నేత మహాసేన రాజేశ్ పై కేసు నమోదైంది. ఈ విషయాన్ని మహాసేన రాజేశ్ స్వయంగా వెల్లడించారు. ఇది వైసీపీ ప్రభుత్వం ఓడిపోయాక, తనపై నమోదైన మొదటి కేసు అని వివరించారు. అది కూడా సజ్జల భార్గవరెడ్డి నిర్దేశించగా, తనపై కేసు పెట్టారని ఆరోపించారు. తాను ప్రస్తుతం తెలుగుదేశం అధికార ప్రతినిధిగా ఉన్నానని, ఎస్సీ స్టీరింగ్ కమిటీ సభ్యుడ్నని పేర్కొన్నారు.

## ప్రధాని మోదీ వరల్డ్ రికార్డు...

ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయంగా ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాప్యులారిటీ పరంగా ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నారు. సోషల్ మీడియాలో సరేసరి. ఎక్స్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్... ఇలా ఏ సోషల్ మీడియా వేదిక చూసినా మోదీ ఫాలోవర్స్ సంఖ్య కోట్లల్లో ఉంటుంది.

## అధికారం కోసం కాంగ్రెస్ నమ్మిన సూత్రం అదే..: ప్రధాని మోదీ



- అధికారం కోసం కాంగ్రెస్ సమాజాన్ని విభజించే ప్రయత్నం
- రిజర్వేషన్లకు ఆ పార్టీ వ్యతిరేకం...
- "జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని పునరుద్ధరించేందుకు కాంగ్రెస్ ప్రయత్నం..
- ప్రధాని నరేంద్ర మోదీ

ముంబయి:,నవంబర్14,(నిజం చెపుతాం) మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న తరుణంలో ప్రధాన పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. తాజాగా రాష్ట్రంలోని ఛత్రపతి శంభాజీ నగర్‌లో అధికార కూటమి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతిపక్షం కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.అధికారం కోసం కాంగ్రెస్ సమాజాన్ని విభజించే ప్రయత్నం చేస్తోందని ప్రధాని ఆరోపించారు. "అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు హస్తం పార్టీ విభజనను నమ్ముతోంది. కానీ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని అనుకోవడం లేదు. మొదటి నుంచి కూడా రిజర్వేషన్లకు ఆ పార్టీ వ్యతిరేకం. గతంలో రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ తీరుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. వాటిని ఒక్కసారి పరిశీలిస్తే ఆ పార్టీ అసలు ఆలోచన ఏంటో అవగతం అవుతుంది. నాటి నుంచి నేటి వరకు వారిలో ఎలాంటి మార్పు రాలేదు" అని ఆరోపించారు.

**ఆర్టికల్ 370 పునరుద్ధరణకు ప్రయత్నం..**

"జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని పునరుద్ధరించేందుకు కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు పథకం రచిస్తున్నాయి. ఆ ప్రాంతానికి ప్రత్యేక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. పాకిస్థాన్ భాష మాట్లాడే కాంగ్రెస్.. దాని మిత్రపక్షాలకు మహారాష్ట్ర ప్రజలు మద్దతు ఇస్తారా..?ఎప్పటికీ భారత్‌లో కశ్మీర్ భాగమే. మన రాజ్యాంగమే అక్కడ కూడా అమలు అవుతోంది" అని మోదీ అన్నారు. మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వం.. ఔరంగాబాద్ పేరును ఛత్రపతి శంభాజీనగర్‌గా మార్చిందన్నారు. దీంతో బాల్ ఠాక్రే కోరికను మహాయుతి సర్కారు నెరవేర్చిందని వ్యాఖ్యానించారు.

## తెలంగాణ గ్రూప్ 4 ఫలితాలు విడుదల




హైదరాబాద్,నవంబర్14,(నిజం చెపుతాం) తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ - 4 ఫలితాలను వెల్లడించింది. 8,084 మందితో కూడిన ప్రొవిజనల్ లిస్ట్?ను గురువారం విడుదల చేసింది. 2022 డిసెంబర్ 1న ఇచ్చిన నోటిఫికేషన్?లో భాగంగా 8,180 పోస్టులకు గాను 9 లక్షల 51వేల 321 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు కమిషన్ పేర్కొంది.పలు దఫాల్లో ధ్రువపత్రాల పరిశీలన అనంతరం నేడు ఫలితాలు వెల్లడించింది. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ %ఋఋ.ంజూంఎ.ర్రశీజ.ఱఅ% ను సందర్శించాలని సూచించింది.తెలంగాణ గ్రూప్ 3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లుతెలంగాణలో గ్రూప్ 3 పరీక్షలకు టీజీపీఎస్సీ పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఈ విషయంపై సీఎస్ శాంతికుమారి సమీక్ష చేసి పరీక్షలను సజావుగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా, నవంబర్ 17, 18 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌లో ఎదురయ్యే సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందుకోసం జిల్లాలవారీగా హెల్ప్‌లైన్ నెంబర్లను ఏర్పాటు చేసింది. కాగా, నవంబర్ 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1 పరీక్ష జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 పరీక్ష జరగనుంది. తెలంగాణలో దాదాపు 1380కిపైగా గ్రూప్ 3 పోస్టుల కోసం 5.36 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు.



## సీఎంకు సొంత నియోజకవర్గంపై కూడా పట్టు లేదు

- కలెక్టర్‌పై దాడి చేసేంత బలమైన వ్యక్తులం కాదన్న కేటీఆర్
- వీళ్లకు ప్రభుత్వం నడపడం చేతకావడం లేదని విమర్శ

హైదరాబాద్,నవంబర్14,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తానంటే చాలా ఇష్టం ఉన్నట్లుగా ఉందని, అందుకే తనను టార్గెట్ చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈరోజు ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... సీఎం చెబుతున్న ఫోర్త్ సిటీ, ఏఐ సిటీ సాధ్యం కావన్నారు. ముఖ్యమంత్రికి తన సొంత నియోజకవర్గంపై కూడా పట్టు లేదన్నారు. సీఎం నియోజకవర్గంలోనే కలెక్టర్‌పై దాడి చేసేంత బలమైన వ్యక్తులం తాము కాదన్నారు.ప్రాజెక్టులు, పెట్టుబడులు తీసుకురావాలంటే ఎంతో కష్టపడాలని, ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు హరీశ్ రావు ఎంత కష్టపడ్డారో గుర్తు లేదా? అని మండిపడ్డారుకానీ ఆయనకు భూమి ఉందన్నారు. లగచర్ల ఘటనలో పూర్తిగా ఇంటెలిజెన్స్, పోలీసుల వైఫల్యం ఉందన్నారు. రైతులపై దాడికి పోలీసులు కూంబింగ్ ఆపరేషన్‌కు వెళ్లినట్లు వెళ్లారన్నారు.

## రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేస్తూ.... మావోయిస్టుల లేఖ

- మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ



- తెలంగాణలో ఇటీవలి పరిణామాలపై మావోల లేఖ
- రేవంత్ రెడ్డి కార్పొరేట్ల తొత్తు అంటూ విమర్శలు
- కమీషన్లు తీసుకుంటున్నాడని ఆరోపణ

హైదరాబాద్,నవంబర్14,(నిజం చెపుతాం) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరు పట్ల మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. తెలంగాణలో బుల్డోజర్ పాలన కొనసాగిస్తున్నారని మావోలు మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోందని, కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మాత్రం దూకుడుగా పనిచేస్తోందని మావోయిస్టు పార్టీ విమర్శించింది.మావోయిస్టు పార్టీ తన లేఖలో హైడ్రా, మూసీ సుందరీకరణ అంశాలను, ఇటీవల కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో జరిగిన కూడా ప్రస్తావించింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ విడుదలైంది. లగచర్లలో ఫార్మాసిటీని నిర్మించి, ప్రకృతి వనరులతో పాటు రైతుల పంట భూములను కొల్లగొట్టడానికి పథకం పన్నారని ఆరోపించారు. భూములు కోల్పోతున్న రైతులు జీవన్మరణ పోరాటంలో భాగంగా మిలిటెంట్ ఉద్యమం చేపట్టారని వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న విధ్వంసం, అప్రజాస్వామిక పాలన కేవలం ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల, బాధ్యతారాహిత్య వల్లనో జరుగుతున్నది కాదని... ఉద్దేశపూర్వకంగా, కార్పొరేట్ల లాభాల కోసం జరుగుతున్న ప్రయత్నమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేట్ల నమ్మినబంటునని నిరూపించుకోవడానికి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. కార్పొరేట్ల పెట్టుబడులలో వాటా, భారీ మొత్తంలో కమీషన్లు పొందుతున్నాడని ఆరోపించారు. ప్రజలు అనాగరిక బుల్డోజర్ దాడులను వ్యతిరేకించాలని, దామగుండంలో రాడార్ స్టేషన్ ను, లగచర్లలో ఫార్మాసిటీని వ్యతిరేకించాలని... ఈ క్రమంలో వీరోచిత మిలిటెంట్ ఉద్యమాలు చేపట్టాలని తమ లేఖలో పిలుపునిచ్చారు.



## మాజీ సీఎం కేసీఆర్ పై కాంగ్రెస్ సంచలన ఆరోపణలు

- రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించేందుకు ప్లాన్ చేశారని మండిపాటు
- రైతుల ముసుగులో బీఆర్ఎస్ నాయకులతో గొడవలకు ప్రయత్నం
- తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడానికి విధ్వంసకర వ్యూహాలు

హైదరాబాద్,నవంబర్14,(నిజం చెపుతాం) భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ సంచలన ఆరోపణలు చేసింది. తెలంగాణ వ్యాప్తంగా అల్లకల్లోలం సృష్టించేందుకు ఆయన కుట్ర పన్నుతున్నారంటూ మండిపడింది. ఈమేరకు గురువారం పార్టీ ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్టు చేసింది. ప్రభుత్వ అధికారులు, కలెక్టర్ పై దాడిని బీఆర్ఎస్ పార్టీ సమర్థిస్తోందని ఈ ట్వీట్ లో విమర్శించింది. రైతులు, మహిళలు, నిరుద్యోగులంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకు ముసుగువేసి దాడులకు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించింది. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా కేసీఆర్ వ్యూహాలు పన్నుతున్నారని మండిపడింది. వికారాబాద్ కలెక్టర్, అధికారులపై ఇటీవల లగచర్ల గ్రామంలో దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడి బీఆర్ఎస్ నాయకుల పనేనని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ కేసుకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. విచారణలో ఈ దాడి వెనక మాజీ మంత్రి కేటీఆర్ పాత్ర ఉందంటూ పట్నం నరేందర్ రెడ్డి బయటపెట్టారని పోలీసులు తెలిపారు.

## ఢిల్లీలో వాయుకాలుష్యం...


- స్టేజ్-3 ఆంక్షలు అమలు చేస్తున్నట్లు వెల్లడి
- 5వ తరగతి వరకు స్కూల్స్ మూసివేత
- ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలని సీఎం ఆదేశాలు



న్యఢిల్లీ,నవంబర్14,(నిజం చెపుతాం) ఢిల్లీలో వాయుకాలుష్యం భారీగా పెరిగింది. దీంతో ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో శుక్రవారం నుంచి స్టేజ్-3 ఆంక్షలను అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా ఢిల్లీలో ప్రైమరీ స్కూల్స్ మూసివేస్తున్నారు. వారికి ఆన్ లైన్ ద్వారా తరగతులు నిర్వహించాలని ముఖ్యమంత్రి అతిశీ ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఇవి కొనసాగుతాయన్నారు. స్టేజ్-3 ఆంక్షల ప్రకారం అత్యవసరం కాని నిర్మాణాలు, కూల్చివేతలపై నిషేధం ఉంటుంది. ఐదో తరగతి వరకు విద్యార్థులకు సెలవులు ఇస్తారు. ఢిల్లీలో వాయుకాలుష్యం ప్రమాదకరస్థాయికి పెరుగుతోంది. రెండు రోజులుగా వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) దాదాపు 400 దాటుతోంది. వాయు కాలుష్యం కట్టడి చర్యల్లో భాగంగా ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-3ని అమలు చేయనున్నట్లు ప్రకటించింది. శుక్రవారం నుంచి ఇది అమల్లోకి వస్తుందని ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ తెలిపింది.

## పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఏపీ సర్కారు నూతన పాలసీలు

- 2047 నాటికి ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్న చంద్రబాబు
- అందుకే ఈ పాలసీలు తీసుకువచ్చామని వెల్లడి



అమరావతి,నవంబర్14,(నిజం చెపుతాం) ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పాలసీలపై సీఎం చంద్రబాబు సభా ముఖంగా ప్రకటన చేశారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉండాలనే ఈ పాలసీలు తీసుకువచ్చామని వెల్లడించారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతామని స్పష్టం చేశారు. రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల మందికి ఉపాధి రావాలనేది ప్రభుత్వ లక్ష్యమని, పెట్టుబడి ప్రాజెక్టులు నిర్దేశిత సమయానికి మొదలయ్యేలా ప్రత్యేక వ్యవస్థను తీసుకువస్తామని చెప్పారు. పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేయాలనేది లక్ష్యమని, ఎంఎస్ఎంఈల ద్వారా రూ.50 వేల కోట్ల పెట్టుబడులు ఆశిస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్ గా మార్చాలనేది ప్రభుత్వ విధానమని తెలిపారు. అదే సమయంలో రూ.83 వేల కోట్ల విదేశీ పెట్టుబడులు రావాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఏ పాలసీ అయినా 2024 నుంచి 2029 వరకు కచ్చితంగా అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు.



## భేటీ కానున్న భారత్-చైనా రక్షణ మంత్రులు

న్యూఢిల్లీ,నవంబర్14,(నిజం చెపుతాం) భారత్-చైనా రక్షణ మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, డోంగ్ జున్ త్వరలో భేటీ కానున్నట్లు తెలుస్తోంది.సరిహద్దు, ప్రాంతీయ స్థిరత్వమే అజెండాగా వారి మధ్య చర్చలు జరగనున్నట్లు సమాచారం. ఆసియాన్ రక్షణమంత్రుల సమావేశాలకు అనుబంధంగా వచ్చేవారం వీరి భేటీ జరిగే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నాలుగేళ్లుగా కొనసాగిన ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ ఇరుదేశాలు కీలక గస్తీ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీనిప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగుతుందని, ఇరుదేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చని రెండు దేశాలు ఒప్పందంలో పేర్కొన్నాయి. దానిలోభాగంగా కీలక ప్రాంతాల నుంచి ఇరుదేశాల సైనికులు తమ మౌలిక సదుపాయాలను, ఇతర సామగ్రిని వెనక్కి తీసుకున్నట్లు ఆర్మీ వర్గాలు ఇటీవల వెల్లడించాయి. 2020 జూన్ 15న తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన తీవ్ర ఘర్షణ ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది.

## ఒడాఫోన్ ఐడియా టెలికం ను సందర్శించిన జోనల్ మేనేజర్ రాజేష్



ఆలేరు నవంబర్ 14 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వోడాఫోన్ ఐడియా టెలికం కార్యాలయాన్ని సందర్శించిన జోనల్ మేనేజర్ దూడల రాజేష్.కార్యాలయాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతూ వినియోదారులు వోడాఫోన్ ఐడియా టెలికం ఉత్తమ సేవలు పొంది సాంకేతికను వినియోగించుకొని ముందడుగు వేయాలని సూచించారు.అనంతరం డిస్ట్రిబ్యూటర్ ఐడియా శ్రీనివాస్ జోనల్ మేనేజర్ రాజేష్ ను శాలువాతో సత్కరించారు.వీరితోపాటు ఏరియా సేల్స్ మేనేజర్ గోపి,పరమేష్,శ్రీను తదితరులు ఉన్నారు.

## క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు.. కలెక్టర్ హనుమంతరావు

**ముగిసిన గురుకుల పదవ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్**



రాజపేట,నవంబర్ 14(నిజంచెపుతాం) విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని. కలెక్టర్ హనుమంతరావు అన్నారు. రాజపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలో గత మూడు రోజులుగా జరుగుతున్న పదో జోనల్ క్రీడల స్పోర్ట్స్ మీట్ 2024 గురువారంతో ముగిసింది.ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ గెలుపోటములు సమానంగా స్వీకరించాలనిసూచించారు.ప్రభుత్వ పాఠశాలలో నుండి వచ్చిన విద్యార్థులే ఉన్నత శిఖరాన్ని అధిరోహిస్తున్నారని చిల్డ్రన్స్ డే రోజు మీ పాఠశాలకు రావడం సంతోషంగా భావిస్తున్నానని వ్యక్తి జీవితంలో క్రీడలు ఎంతో ప్రభావితం చేస్తాయని,ముఖ్యంగా శారీరక,మానసిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని చెప్పారు.పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ.జిల్లా కలెక్టర్ హనుమంతరావు పదవ జోనల్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరంవిజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కబడ్డీ అండర్ 19 అనుముల, వాలీబాల్ అండర్ 19 రాజాపేట, అండర్ 14,17,19 లో ఘన్పూర్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ విద్యారాణి,తాసిల్దార్ దామోదర్,ఎస్సై ఉపేందర్ యాదవ్,డీసీఓ జగదీశ్వర్ రెడ్డి,ప్రిన్సిపాల్ సుధాకర్,క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్,పిడి వెంకటేశ్వర్లు,వైస్ ప్రిన్సిపాల్ బి.రాజు,జెవిపి శోభ రాణి,వీటి శృతి తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బోనగిరి గణేష్



ఆలేరు నవంబర్ 14 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండలో జరిగిన డివైఎఫ్ఐ జిల్లా మహాసభలో ఆలేరు పట్టణానికి చెందిన బోనగిరి గణేష్ ను జిల్లా ఉపాధ్యక్షులుగా,వడ్డేమాన్ విప్లవ్ ను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బోనగిరి గణేష్ మరియు వడ్డేమాన్ విప్లవ్ లు మాట్లాడుతూ ఆలేరు ప్రాంతంలో యువజన సమస్యలపై భవిష్యత్తులో అనేక పోరాటాలు నిర్వహించి బలమైన యువజన ఉద్యమం నిర్మించేందుకు కృషి చేస్తామని నిరుద్యోగ సమస్యపై నిరంతరం పోరాటాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో నిరుద్యోగ భృతి కోసం ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## మిర్యాలగూడలో అమృత్ పథకం పరిశీలన - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాలు



మిర్యాలగూడ నవంబర్ 14 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మరియు అమృత్ పథకం కింద నిర్మితమవుతున్న వాటర్ ట్యాంకులు కోసం పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎస్.సి. వెంకటేశ్వర్లు, ఈఈ, డిఇ, ఏఇ లతో కలిసి ఇందిరమ్మ కాలనీ లేఅవుట్-4 సహా పలు ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో మాట్లాడుతూ, "పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలి. ప్రజలకు ఈ పథకాల ప్రయోజనాలు త్వరగా అందించేందుకు నిర్లక్ష్యం లేకుండా పని చేయండి," అని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు మంత్రాల రుణాల్ రెడ్డి, లావూరి రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దీన శరణ్య సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ెమెంటోలు అందజేత



ఆలేరు నవంబర్ 14 (నిజం చెపుతాం)

దిగిన శరణ్య సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి మరి అవార్డ్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆ సంస్థ చైర్మన్ చింతల సాయిబాబా. ఈ కార్యక్రమానికి లాయర్స్ జేఏసీ ప్రెసిడెంట్ నాగుల శ్రీనివాస్ యాదవ్ హాజరై విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్ మరియు డిక్షనరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ ప్రదీప్ కుమార్,బి.సంపత్ కుమార్,దామోదర్,సుమ, హెడ్మాస్టర్ ఎల్.వి.వెంకటరమణ ఉపాధ్యాయులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వర దేవస్థానం రహదారిలో పౌర్ణమికి మించిన అద్భుతమైన వెలుగులు



నారాయణపురం,నవంబర్ 14 (నిజంచెవుతాం): నంస్థాన్ నారాయణపురం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి,సుమరాంబ దేవి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో నారాయణపురం,చౌటుప్పల్ రోడ్డులో గల జై హింద్ ఫంక్షన్ హాల్ నుండి కంఠమహేశ్వర స్వామి దేవాలయం వరకు 8 స్తంభాలు,లైట్లు ఏర్పాటు చేపించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహ,దేవాలయ అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్,పత్రికా విలేఖరి పాలకూర్ల యాదగిరి,సంఘం వివిధ కమిటీల సభ్యులు నీళ్ల గాలయ్య,పందుల యాదగిరి,రాజు,బొమ్మని రఘు,కొండ శ్రీకాంత్,బద్దం లింగస్వామి,రాపర్తి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య శాఖ, అధికారులు, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి:నవంబర్ 14 (నిజం న్యూస్)



అడవిదేవులపల్లి టైల్ పాం డ్ రిజర్వాయర్ నందు చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేప పిల్లల నాణ్యత లోపం కారణంగా కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు.

చేప పిల్లల నాణ్యత తక్కువగా ఉండటం, చిన్నపిల్లలు కలగలిసిన కారణంగా మత్స్య శాఖ అధికారులతో మరియు కాంట్రాక్టర్‌తో చర్చిస్తూ, నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. మత్స్య కారులకు ప్రభుత్వం అండగా ఉంటూ చేప పిల్లలను పంపిణీ చేస్తుండగా, నాణ్యత లేని చేపలను వదలడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని తెలిపారు."రైతు ప్రభుత్వంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, అది రైతులకు నష్టం కలిగించేలా మారుతుంది. తక్షణమే నాణ్యమైన చేప పిల్లలను అందించి మరో రోజు కార్యక్రమం నిర్వహించాలి" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకుడు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.20

## మత్స్య శాఖ, అధికారులు, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



అడవిదేవులపల్లి:నవంబర్ 14 (నిజం న్యూస్)

అడవిదేవులపల్లి టైల్ పాం డ్ రిజర్వాయర్ నందు చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేప పిల్లల నాణ్యత లోపం కారణంగా కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు.చేప పిల్లల నాణ్యత తక్కువగా ఉండటం, చిన్నపిల్లలు కలగలిసిన కారణంగా మత్స్య శాఖ అధికారులతో మరియు కాంట్రాక్టర్‌తో చర్చిస్తూ, నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. మత్స్య కారులకు ప్రభుత్వం అండగా ఉంటూ చేప పిల్లలను పంపిణీ చేస్తుండగా, నాణ్యత లేని చేపలను వదలడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని తెలిపారు."రైతు ప్రభుత్వంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, అది రైతులకు నష్టం కలిగించేలా మారుతుంది. తక్షణమే నాణ్యమైన చేప పిల్లలను అందించి మరో రోజు కార్యక్రమం నిర్వహించాలి" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకుడు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కలెక్టర్ పై దాడి హేయమైన చర్య.. సుబ్బురి శ్రీనివాస్



యాదగిరిగుట్ట,నవంబర్14(నిజంచెపుతాం)

వికారాబాద్ కలెక్టర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బురు శ్రీను అన్నారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ లగ్గచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయుటకై అక్కడ ఉన్నటువంటి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను అక్కడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి ఆ గ్రామానికి వెళ్లారు కానీ పథకం ప్రకారం బీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకుల సూచనలతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పక్కా పథకం ప్రకారం రైతుల వలె నటిస్తూ రైతులలో ఉండి అమాయకపు మాటలు మాట్లాడి కలెక్టర్ పై దాడి చేశారని, కాంగ్రెస్ పార్టీని బదనాం చేయాలని దురుద్దేశంతోనే అగ్ర నాయకులు పండిన పన్నాగం లాగా కనిపిస్తుంది ఒక శాసనసభ్యునిగా పదవీకాలం చేపట్టి ఇంత నీచంగా ఇటువంటి పనికి వడి కట్టడం అనేది నీచమైన చర్య ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలి ఏ ప్రభుత్వంలో ఉన్న ప్రభుత్వ అధికారులపై చేయి చేసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు.

## బాలల దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్



మిర్యాలగూడ నవంబర్ 14 (నిజం న్యూస్)

ఆడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి (%దీూ=%) పాల్గొన్నారు. నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించిన అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.నెహ్రూ గారికి పిల్లలంటే ఎంతో అభిమానం అని, నేటి బాలలే రేపటి పౌరులుగా రూపుదిద్దుకునేలా అనేక సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. వారి జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవడం పెద్ద గౌరవమని అన్నారు. నెహ్రూ కుటుంబం దేశానికి చేసిన త్యాగాలు అన్నీ అందరికీ ఆదర్శమని, పిల్లలు ఉన్నత చదువులు చదివి దేశ సేవలోకి రాబోవాలని కోరారు.ఈ వేడుకలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ నేత స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, %దీూ=% బ్రదర్స్ పాల్గొన్నారు.

## పసిపిల్లల చిరునవ్వు దేవుడి ఆశీర్వాదం - చాచా నెహ్రూ గారికి జనయేత్రీ ఫౌండేషన్ నివాళులు




మిర్యాలగూడ నవంబర్ 14 (నిజాం న్యూస్)

మిర్యాలగూడ: జాతీయవాది, ఆధునిక భారతదేశ రూపశిల్పి, భారతరత్న డా. పండి గోట్ జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని జనయేత్రీ ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చాచా నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేషెంట్లకు పండ్ల పంపిణీ చేసి సామాజిక సేవచేసారు.జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మునిర్ అహ్మద్ షరిఫ్ మాట్లాడుతూ, "పసిపిల్లలు కల్మషం లేని దేవతలతో సమానం. వారి చిరునవ్వు కంటే విలువైనది ఏదీ లేదు. పిల్లలపై ఉన్న నెహ్రూ గారి అపారమైన ప్రేమ ఈ రోజును జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకోవటానికి ప్రేరణనిచ్చింది," అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు యాదగిరి, షాహిర్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, నాగరాజు, చైతన్య, అఖిల, సనా, మేఘనా, జరినా, ఫెరోజా, సునీత, శైలజ, చరణ్, రఫీ, సీతారాం నాయక్, సొహెయిల్, పాపయ్య, అమీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన గురుకుల జోనల్ స్థాయి క్రీడలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 14(నిజం చెపుతాం)

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో పదవ జోనల్ స్థాయి క్రీడలు బాలుర విభాగంలో నాలుగో రోజు గురుకుల పాఠశాల రాజాపేటలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈరోజు ముగింపు కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఐఏఎస్ ముఖ్య అతిథిగా వచ్చి సందేశం ఇచ్చారు.ఆటలో గెలుపు ఓటములు సహజం.విద్యార్థి దశ నుండే కష్టపడడం అలవాటు పరుచుకోవాలి ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో నుండి వచ్చిన పిల్లలే ఉన్నత శిఖరాన్ని అధిరోహిస్తున్నారు. గురువారం చిల్డ్రన్స్ డే రోజు మీ పాఠశాలకు రావడం సంతోషంగా భావిస్తున్నాను.వ్యక్తి జీవితంలో క్రీడలు ఎంతో ప్రభావితం చేస్తాయని,ముఖ్యంగా శారీరక,మానసిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని చెప్పారు.గురుకుల పాఠశాల స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ... ఈరోజు కలెక్టర్ పదవ జోనల్ స్థాయి ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం మా అదృష్టంగా భావిస్తున్నాను చెప్పారు.హనుమంతరావు టీచర్ స్థాయి నుండి కలెక్టర్ స్థాయి వరకు వెళ్లడం ఎంతో గొప్ప విషయమని విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని సందేశం ఇచ్చారు.తర్వాత కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.క్రీడ పోటీలను జోనల్ ఆఫీసర్ విద్యా రాణి,డి.సి.ఓ జగదీశ్వర్ రెడ్డి,స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్,క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్,పిడి వెంకటేశ్వర్లు,గురుకుల పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మచ్చ రమేష్,వైస్ చైర్మన్ హేమలత,వైస్ ప్రిన్సిపాల్ బి.రాజు,జెవిపి శోభ రాణి,పిఈటి శృతి నెంబర్ పి.ఆంజనేయులు తదితరులు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీఎస్.యు.టీ.ఎఫ్ మోటకొండూరు మండల అక్యక్షుడిగా సుదర్శన్,ప్రధాన కార్యదర్శిగా శంకర్ ఎన్నిక

మోటకొండూరు: నవంబరు 14(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల కేంద్రంలో గురువారం జై తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్.యు.టీ.ఎఫ్) మండల మహాసభలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజగోపాల్, జిల్లా కమిటి సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి, ఆద్వర్యంలో మండల నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా వడ్డేపల్లి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి శంకర్, ఉపాధ్యాక్షులుగా మధుసూదన్ రెడ్డి,మీరా, కోశాధికారిగా పరమేశ్వర్, కొరదర్శులుగా ఫరూక్, నిర్మలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన సుదర్శన్ మాట్లాడుతూ... ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని, అదేవిధంగా ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న డి ఏ లను తక్షణమే విడదల చేయాలని,కుల గణనను సరళతరం చేయలని, గురుకుల పాఠశాలల పని వేళల్లోమార్పు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వి మోడల్ హైస్కూల్‌లో బాలల దినోత్సవం వేడుకలు




మిర్యాలగూడ నవంబర్ 14 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని వాసవి నగర్‌లో గల ఎస్వి మోడల్ హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్ మాట్లాడుతూ, "నేటి బాలలే రేపటి పౌరులు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది" అని పేర్కొన్నారు. చాచా నెహ్రూ జన్మదిన వేడుకల సందర్భంగా చిన్నారులు చాచా నెహ్రూ వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారిని ఆశీర్వదించి బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో చాచా నెహ్రూ జీవితంపై విశేషాలు వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను అలరించాయి. కరస్పాండెంట్ శ్యాంసుందర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చాచా నెహ్రూ నియమాలను అనుసరించాలని కోరారు. ఈ వేడుకలో పాఠశాల డైరెక్టర్ ఓరుగంటి విశాలాక్ష్మి, ఇన్‌చార్జ్ నాగలక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, చైతన్యాన్ని కలిగించేలా సాగింది.

## శుక్రవారం నుండి శ్రీ కంఠమహేశ్వర దేవస్థానం కళ్యాణం బోనాల జాతర ప్రారంభం




సంస్థాన్ నారాయణపురం నవంబర్ 14(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శుక్రవారం నుండి శ్రీ కంఠమహేశ్వర దేవస్థానం కళ్యాణం,బోనాలు ,జాతర ప్రారంభం అవుతుంది. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్,గౌడ సంగం నాయకుల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో మాల మాల ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ - 23న భారీ సభకు ఏర్పాట్లు




మిర్యాలగూడ నవంబర్ 14 (నిజం న్యూస్)

నల్గొండ జిల్లాలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాల మాల ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 23న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో ఈరోజు సభకు సంబంధించిన పాంప్లెట్ మరియు వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు జిల్లా స్థాయి నాయకులు పాల్గొని, నల్గొండ జిల్లాలోని మాలలు భారీ ఎత్తున తరలిరావాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న ముఖ్య వ్యక్తులు:తాళ్లపల్లి రవి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర వైస్ చైర్మన్‌ముల్లగిరి కాంతాయ, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట వైస్ చైర్మన్‌మాడుగుల శ్రీనివాస్, మా ఉద్యోగస్తుల జిల్లా చైర్మన్‌గాజుల పున్నమ్మ, రాష్ట్ర వైస్ చైర్మన్‌కోడి రెక్క శౌరి, మాలమానాడు సీనియర్ నాయకులుబొప్పని నగేష్, రాష్ట్ర కమిటీ మెంబర్‌నాగటి జోసెఫ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్‌ఎర్రమల దినేష్, మాలమానాడు జిల్లా యూత్ అధ్యక్షులుపెరమళ్ళ ధనమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యురాలుఏలిజాల ఏడుకొండలు, నియోజకవర్గ కో కన్వీనర్‌నాగటి గిరి, పగిడిపల్లి మట్టయ్య, శివనేని మట్టయ్య, అవుట శ్రీను, జయరాజు తదితరులు. వారి ప్రసంగంలో, నవంబర్ 23న నల్గొండలో జరిగే ఈ సమ్మేళనం మాల సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని, సమాజ చైతన్యాన్ని మరింత పెంచుతుందని పేర్కొన్నారు. సభ విజయవంతానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు.

## శివాని హై స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం వేడుకలు





మిర్యాలగూడ నవంబర్ 14 (నిజం న్యూస్)

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శివాని హై స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజకీయ నాయకులు, పాఠశాల అధ్యాపకులు, పీఈటీలుగా వివిధ పాత్రలను స్వీకరించి నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవంలో ప్రధాన పాత్రలు పోషించిన వారు:సీఎం: శశాంక్ఆర్‌డీవో జశ్వంత్‌డీఈఓ: స్రవంతిఎంపీపీ: రహమాన్‌మున్సిపల్ చైర్మన్: కవితహెడ్ మాస్టర్: పర్షితపాఠశాల కరస్పాండెంట్ కుందూరు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, బాధ్యతా గుణాలను పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా మాట్లాడుతూ, "స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులలో భవిష్యత్తులో సమాజానికి సేవ చేయగల నైపుణ్యాలను పెంపొందించేందుకు గొప్ప వేదిక" అని అభిప్రాయపడ్డారు. ద్యార్థుల ఉత్సాహభరిత పాత్రలు, పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో సెప్ సర్వే పరిశీలన: సీతారాంపురం, ముత్తిరెడ్డి కుంట ప్రాంతాల్లో జనరల్ మేనేజర్, డిప్యూటీ చీఫ్ మేనేజర్ సందర్శన





మిర్యాలగూడ నవంబర్ 14 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మున్సిపాలిటీలోని సీతారాంపురం మరియు ముత్తిరెడ్డి కుంట ప్రాంతాల్లో సెప్ (సర్వే ఆఫ్ ఎలక్ట్రిక్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రోగ్రామ్) సర్వే పరిశీలనలో భాగంగా జనరల్ మేనేజర్ శ్రీ వి. కోటేశ్వరరావు మరియు డిప్యూటీ చీఫ్ మేనేజర్ శ్రీ జె. రవిచంద్ర సందర్శించారు. ఈ సందర్శనలో వారు సర్వే ప్రగతిని సమీక్షించడమే కాకుండా, సర్వేను మరింత వేగవంతంగా నిర్వహించడానికి స్థానిక అధికారులతో సమాలోచనలు చేశారు. సమీక్షా సమావేశంలో అధికారులు సర్వే వివరాలు పరిశీలించారు. విద్యుత్ వినియోగ సామర్థ్యాన్ని పెంచడానికి రూపొందించిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా ఈ సర్వే ముఖ్యమైంది. సర్వే ప్రగతిని వేగవంతం చేయడంలో ఏ అవరోధాలు ఎదురవుతున్నాయో వాటిని గుర్తించి, వాటి పరిష్కారంపై దృష్టి పెట్టారు. ఈ సర్వే పూర్తయిన తర్వాత విద్యుత్ వినియోగ సామర్థ్యం పెరిగి, ప్రజలకు ఆర్థికంగా న్యాయమైన ప్రయోజనాలు కలుగుతాయని అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతో ఈ సర్వే విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సిపిఐ శతవార్షికోత్సవాల కోసం సన్నాహక సమావేశం - నల్లగొండలో డిసెంబర్ 30న బహిరంగ సభ




మిర్యాలగూడ నవంబర్ 14 (నిజం న్యూస్)

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల సమితి సభ్యుల నియోజకవర్గ స్థాయి సమావేశం కామ్రేడ్ బిల్లా కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, డిసెంబర్ 26వ తేదీతో సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, డిసెంబర్ 30న నల్లగొండ పట్టణంలో శతవార్షికోత్సవ బహిరంగ సభను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సిపిఐ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతూ, "దున్నేవానికి భూమి" నినాదంతో 10 లక్షల ఎకరాలు పంచిన గొప్ప చరిత్రను కలిగి ఉందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా భూ ఉద్యమాలకు సిపిఐ నాయకత్వం వహించిన విషయాన్ని స్పష్టం చేశారు. 100 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో సిపిఐ అనేక ప్రజా ఉద్యమాలకు కేంద్రంగా నిలిచిందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని తెలియజేశారు.

ఈ సమావేశంలో పాల్గొన్న వారు మండల కార్యదర్శులు ఎం.డి. సయ్యద్, ధీరావత్ లింగ నాయక్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న, మహిళా సమాఖ్య నాయకురాలు దాసర్ల దుర్గమ్మ, ఎస్కే షమీం, రై సంఘం నాయకురాలు ఎర్రబోతు పద్మ, ధీరావత్ శాంతమ్మ, శాఖ కార్యదర్శులు మామిడి మార్తమ్మ, లింగంపల్లి సైదమ్మ, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అభ్యుదయానికి సంబంధించిన అనేక అంశాలు చర్చించబడ్డాయి.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో టై,బెల్టు,ఐడి కార్డులు బహుకరణ



చింతపల్లి నవంబర్ 14 నిజం చెపుతాం.

చింతపల్లి మండలం, కుర్మేడు ప్రాథమిక పాఠశాలలో, నేడు బాలల దినోత్సవం సందర్భంగా, కుర్మేడు గ్రామానికి చెందిన, కుర్మేటి వెంకటరమణ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి , ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టు,ఐడి కార్డులను తన సొంత ఖర్చులతో బహుకరణగా అందజేశారు. నేటి బాలలే – రేపటి పౌరులు అనే నినాదంతో, విద్యార్థులు బాగా కష్టపడి,చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, గ్రామాలలో ఉన్నటువంటి బడి ఈడు, పిల్లలను సమయానికి పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులను కోరారు... పాఠశాలలో, ప్రతి విద్యార్థి, వినడం, చదవడం, రాయడం, మాట్లాడడం, (ఎల్ ఎస్ ఆర్ డబ్ల్యు) స్కిల్స్, తప్పనిసరిగా నేర్చుకోవాలని,తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా, మరియు నాణ్యమైన విద్యను అందించాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుల వెంకటేశ్వర్లు , ఉపాధ్యాయురాలు స్రవంతి, శశికళ పాల్గొన్నారు.

## సాయిగూడెం రామాలయంలో దాతల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు



ఆలేరు నవంబర్ 14 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని సాయిగూడెం శ్రీ సీతరామచంద్ర స్వామి దేవాలయంలో ధర్మ జాగరణ కమిటీ మరియు హిందూ సంఘాల సభ్యులు అందరూ కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నందు రక్షణ కొరకై బీదనీ బాలరాజు సహకారంతో దేవాలయంలో సీ.సీ కెమెరాల ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన బాలరాజు ను కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్,గ్రామశాఖ అధ్యక్షుడు గంగదారి సుధీర్,ధర్మజాగరణ కమిటీ సభ్యులు రావి మధుసూదన్ రెడ్డి,పుట్ట పవన్,ఉదరి రాములు,గోపు మహేందర్ రెడ్డి,చింతకాయల రవి,నగేష్,హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే గణేష్,బజరంగ్ దళ్ మండల్ కన్వీనర్ ప్యారపు శివకృష్ణ,గంగదారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దైవచింతన తో ముందుకు వెళ్లాలి......



ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి.

చింతపల్లి. నవంబర్ 14 నిజం చెపుతాం.

ప్రతి ఒక్కరూ దైవచింతనతో ముందుకు వెళ్లాలని అందరికీ అయ్యప్ప స్వామి అనుగ్రహం కలగాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. గురువారం చింతపల్లి మండలం కేంద్రంలోని అయ్యప్ప సన్నిధానంలో మధ్యాహ్నం హారతి తీసుకొని స్వాములతో కలిసి బిక్ష చేశారు. ఈ సందర్భంగా కొంతసేపు సన్నిధానంలో అయ్యప్ప స్వాములతో ముచ్చటించారు. అనంతరం నాగార్జునసాగర్ కు తిరిగి వెళ్లారు. వీరి వెంట బిక్షలో పాల్గొన్న స్వాములు చింతపల్లి ప్రెస్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు వనమాల వెంకటేష్, మేకల నరసింహ, కొరివి రాధాకృష్ణ, కోటేష్, ఎం సాయికిరణ్, జి సాయి, వంశీ, అంజయ్య, సతీష్,సురేష్,శ్రీకాంత్,శివ, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మార్కెట్ యార్డ్ కు పాలకవర్గాన్ని నియమించక పోవడంలో అంతర్యమేందో??? -లింగంగౌడ్



మిర్యాలగూడ నవంబర్ 14 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బీసీలకే అవకాశం కల్పించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్న ఇంతవరకు మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు పాలక వర్గాన్ని నియమించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. దేశంలోనే అత్యధిక రైస్ మిల్లులున్న ప్రాంతంగా మిర్యాలగూడ ప్రసిద్ధిగాంచిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 113 మార్కెట్ యార్డ్ లకు పాలకవర్గాలను నియమించారని గుర్తు చేశారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు మిర్యాలగూడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా అవకాశం కల్పించాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

## ఎం.ఈ.ఓ కు వినతి పత్రం అందజేసిన ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్



ఆలేరు నవంబర్ 14 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రం లోని ఎస్ ఎఫ్ ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల లో మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మెస్ ఛార్జీలు పెంచాలని ఆలేరు ఎం ఈ ఓ ఏ.లక్ష్మి కి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలని,పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ పాత పద్ధతిలోనే విద్యార్థులకు మెస్ చార్జులు ఇవ్వడం జరుగుతుందని,ప్రభుత్వ పాఠశాలలో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువును అభ్యర్థిస్తున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా చేసిన కార్యక్రమాలు పోరాటాలతో ప్రభుత్వం దిగివచ్చి ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని ప్రస్తుతం ఒక్కో విద్యార్థికి 8.5 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని, ప్రభుత్వం స్పందించి పెండిగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేసి ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు వడ్ల గణేష్,దొరగల్ల రాజు,ప్రణయ్ మధ్యాహ్న బోజన వర్కర్స్ కాముని లక్ష్మి,లైర్ల పద్మ,గంజి విజయలక్ష్మి ,గణపురం మౌనిక,గంజి పరమేష్,పాషికంటి సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## జానిమియా కవితలు విద్యార్థులను చైతన్యం కలిగిస్తున్నాయి




ఆలేరు నవంబర్ 14 (నిజం చెపుతాం)

జానిమియా కవితలు విద్యార్థులను చైతన్యం కలిగించే విధంగా ఉండడమే గాక,పరిజ్ఞానం అందించే విధంగా ఉన్నాయని ఆలేరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల అన్నారు. గురువారం స్థానిక పాఠశాలలో జానిమియా రచించిన బాల గేయాలు పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ అన్ని విషయాలను కళ్ళకు కట్టినట్లు తమ రచనల ద్వారా చూపించారన్నారు. అనంతరం తనని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి,పీ.డి పూల నాగయ్య,ఎన్.సి.సి అధికారి దూడల వెంకటేష్,నాగేంద్ర స్వామి,సైదులు,శ్రీధర్,హేమలత,సుధారాణి,మేఘరాజు,మల్లేష్ లతో పాటు,విద్యార్థులు,ఎన్ సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ఘనంగ సహకార వారోత్సవాలు



తుంగతుర్తి నవంబర్ 15 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘం కార్యాలయం, మహిళా సూపర్ బజార్ మార్కెట్లో గురువారం 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార జెండాను సింగిల్ విండో చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్, డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు సహకార జెండాను ఎగరవేసి మాట్లాడారు. ఈ వారోత్సవాలు వారం రోజులపాటు నిర్వహించనున్నట్లు, సొసైటీ బలోపేతం కోసం రైతులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ సీనియర్ ఇన్స్ పెక్టర్ షేక్.బడేసాబ్, సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, మజీద్, రామనర్సమ్మ, పూలమ్మ, యనగందల రామచంద్రు, పెండెం యాదగిరి, సిబ్బంది శేర్ల, యాదగిరి, తుమ్మ ఉమేష్, గౌడిచర్ల మహేష్, సూపర్ బజార్ ఉపాధ్యక్షులు బోయిన నాగమ్మ, అంబటి బిచ్చం రాములు గీత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గాజుల రాములు మృతిపై పలువురు నాయకుల సంతాపం



తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 15 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల రామయ్య బైక్ యాక్సిడెంట్ లో ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది వారి స్వగ్రామం గాజుల గూడెంలో పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చిన్నతనం నుండి కాంగ్రెస్ పార్టీ అంటే అభిమానంతో, మండలంలో ఓని కార్స్ అయిన కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేశారు. మొదటి నుండి మాజీ మంత్రి దామన్న శిష్యుడుగా పేరుగాంచినడు, ఆయన సేవలను పార్టీ గుర్తించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దాయం ఝాన్సీ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మహేందర్ , గాజుల యాదగిరి , సొసైటీ డైరెక్టర్లు యాకయ్య, రవీందర్ రెడ్డి, రామచంద్రు,సీఈఓ వెంకటేశ్వర్లు, యాదగిరి, మహేష్, కాంగ్రెస్ నాయకులు మోడం ఉపేందర్, అన్నారం మాజీ సర్పంచ్ అనూక్, ప్రవీణ్ రెడ్డి, మధు నాయక్, దీప్లా నాయక్, భాష బోయిన వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి.



ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్

తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 15 నిజం చెపుతాం

తుంగతుర్తి కేంద్రంలో జరిగిన ఈ సమావేశం ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు బొంకూరి శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిది విచ్చేసిన ఐటియుసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావుమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హమాలీ కార్మికుల పొట్ట కొట్టే విధంగా చర్యలు చేపట్టకుండా ప్రభుత్వాలు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకునే చర్యలు చేపట్టాలని సమాన పనికి సమాన వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల కార్మికుల చట్టాలను క్రోడీకరించి వారి యొక్క శ్రమ దోపిడీకి పాల్పడే విధంగా కొత్త చట్టాలను రూపొందించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ ఎప్పటికప్పుడు ఏఐటియుసి 105 సంవత్సరాలుగా అనునిత్యం కార్మికుల సమస్యల పరిష్కార వేదికగా పని చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ విధంగా పనిచేస్తున్న ఏఐటియుసి లో కార్మికులందరూ చేరి బలోపేతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారామ్ ఏఐటియుసి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి,నాయకులు సర్గం హుస్సేన్,బొంకూరి ఎల్లయ్య,మల్లెపాక లక్ష్మయ్య,బొంకురి వెంకన్న , పాలడుగు మల్లయ్య, అవిలయ్య, వంగాల శ్రీను,దయ్యాల రామచంద్రు, మోదాల వీరయ్య, గుడిపాటి శీను తదితరులు పాల్గొన్నారు

## వెంపటిలో ఘనంగా బాలల దినోత్సవం..



తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 15 నిజం చెపుతాం

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటిలో బాలల దినోత్సవంను పురస్కరించుకొని మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ గారికి పూలమాలతో నివాళు లర్పించి స్మరించుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ మాట్లాడుతూ..బాలల దినోత్సవం అనేది పిల్లల అమాయకత్వం, ఉత్సుకత, శక్తి, ఉత్సాహాన్ని జరుపుకునే రోజని. బాలల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, బాలల హక్కులు, వారి సంక్షేమం మరియు వారి భవిష్యత్తు భద్రత గురించి ఆలోచించడానికి సమయం దొరికిన సందర్భం అని,అలాగేస్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించడంతో పాటు, భారతదేశాన్ని పునర్నిర్మించడంలో, ప్రజాస్వామ్యాన్ని స్థాపించడంలో ఇంకా బలోపేతం చేయడంలో పండిట్ నెహ్రూ పోషించిన పాత్రను భారతదేశం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని. బాలల హక్కులు, వారి సంక్షేమం, వారి సంతోషం గురించి సమాజానికి అవగాహన కల్పించడమే బాలల దినోత్సవం ముఖ్యఉద్దేశ%శీ% అని అన్నారు.. విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో, పాటలతో, నృత్యాలతో,ఏకపాత్రాభినయాలతో, నాటికలతో వేదిక మీద ప్రదర్శించి అలరించారు.

ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య,మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, బండారు భవాని, నిమ్మనబోయిన నవీన, జీడి అనిల్ కుమార్,మిట్ట గడుపుల విక్రం, గుండ్ల ఆంజనేయులు, శీలోజ్ రమాదేవి,అబ్బగాని మంజులలు పాల్గొన్నారు

## ఘనంగా సహకార వారోత్సవాలు



సహకార సంఘ జాతీయపతా ఆవిష్కరణ చేసిన.

చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి.

నేరేడుచర్ల నవంబర్ 14 నిజం చెపుతాం న్యూస్

నేరేడుచర్ల సహకార సంఘం ఆఫీసులో సహకార వారోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు సహకార సంఘ జాతీయ పతావిస్తానని చేసిన చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి. సహకార సంఘాలు బలోపేతంచేయడానికి సహకారం చొరవ చూపిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు తాళ్ల చిన్న రామకృష్ణారెడ్డి తాళ్ళ సురేష్ రెడ్డి దేవులపల్లి శంకరా చారి కట్ట సత్యనారాయణ రెడ్డి నూకల వెంకట్ రెడ్డి పోరెడ్డి పద్మ రాంరెడ్డి వేముల జయమ్మ ఫ్రాన్సిస్ సీఈవో శ్రీనివాస్ రామచంద్రారెడ్డి రైతులు తాటికొండ సత్యనారాయణ రెడ్డి ప్రతాప్ రెడ్డి రామ్ రెడ్డి సహకార సంఘం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా చిల్డన్స్ డే కార్యక్రమాలు



నేరేడుచర్లనవంబర్ 14( నిజం చెపుతాం న్యూస్)

నేరేడుచర్లలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా చిల్డ్రన్స్ డే కార్యక్రమాలు నిర్వహించారు.పిల్లలు డాన్సులు, నృత్యాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, సత్యనారాయణ ఉపాధ్యాయులు విజయ్ కృష్ణ ,శిరీష, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో జరిగే సిపిఎం జిల్లా పార్టీ మూడవ మహాసభ జయప్రదం చేయండి



సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు.

నేరేడుచర్ల నవంబర్ 14 ( నిజం చెపుతాం న్యూస్):

ఈనెల 29 30 డిసెంబర్ 1 తేదీలలో సూర్యాపేట లో జరిగే సిపిఎం పార్టీ జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు. గురువారం నేరేడుచర్ల లోని సిపిఎం కార్యాలయం అరి బండి భవన్లో జిల్లా మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం పంట చేతికొచ్చి ధాన్యాన్ని రైతులు అమ్ముకునే సమయంలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు అకాల వర్షాలతో, అధిక పెట్టుబడులతో పంట సరైన దిగుబడి రాక రైతాంగం నాన అవస్థలు పడుతుంటే, పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వకపోవడంతో రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే 500 రూపాయల బోనస్ ఇచ్చి సరైన గిట్టుబాటు ధర కల్పించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నాగేష్ ,నీలా రామ్మూర్తి ,ఎస్కే ఆఫీస్, సట్టు శ్రీను, గుర్రం ఏసు, బొల్లిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఘనంగాబాలల దినోత్సవం కార్యక్రమం



హుజూర్ నగర్ నవంబర్ 14 నిజం చెపుతాం

బాలలు దినోత్సవంసంధర్భంగా మొదటి వార్డు దద్దనాల చెరువు 14 నెంబర్ అంగన్వాడీ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు మహా నాయకుల యొక్క వేశధారణలు ధరించి పిల్లలు, పెద్దలు అందరూ కలిసి జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలు వేసి వారి యొక్క గొప్పతనాన్ని స్మరించుకుని నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బీబమ్మ, పిల్లలు వారి తల్లితండ్రులు అందరూ పాల్గొనడం జరిగినది.

## చిన్నారి శాన్వి కి ఓపెన్ ఐస్ సొసైటీ చేయూత



హుజూర్ నగర్ నవంబర్ 14 నిజం చెపుతాం

హుజుర్ నగర్ మండలం లక్కవరం గ్రామానికి చెందిన బడిశా వీరయ్య - మౌనిక దంపతుల చిన్న కూతురు శాన్వి వయసు 22 నెలలు పనిమోనియా అనే వ్యాధి వచ్చి ఆర్గానిక్ దెబ్బతిన్నవి . వీటికి ఖర్చు 40 లక్షల దాకా అవుతుంది. కానీ అంత డబ్బులు పెట్టుకునే ఆర్థిక స్తోమతలో లేను అంటూ దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నా విషయం తెలుసుకొని ఈరోజు ఓపెన్ ఐస్ సొ సైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా 5వేల రూపాయలను రెయిన్బో హాస్పిటల్, బంజారాహిల్స్ నందు చికిత్స పొందుతున్న పాప తల్లి తండ్రులకు సంస్థ సభ్యులు రాము, ప్రశాంత్ లు అందించడం జరిగింది.

సాన్వి కి సహాయం చేయాలి అనుకునేవాళ్ళు (బాడిశా వీరయ్య) ఫోన్ పే, గూగుల్ పే 9553389934 నెంబర్ కు పంపించగలరని సొసైటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## 71వ అఖిలభారత సహకార వారోత్సవాలు



హుజూర్ నగర్ నవంబర్ 14 నిజం చెపుతాం

సహకార వార్షికోత్సవాలు సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం హుజూర్ నగర్ కార్యాలయం నందు సంఘ అధ్యక్షులు జక్కుల నరేందర్ యాదవ్ సహకార జెండా ఎగరవేయడం జరిగింది. పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్ రెడ్డి శ్రీమతి దేవరం మల్లీశ్వరి దుగ్గి బ్రహ్మంగారు, కటారి శ్రీను కందల పద్మ , రాయల వెంకటేశ్వర్లు సెక్రటరీ నరేందర్ రెడ్డి మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన ఆర్డిఓ వేణు మాధవ్



పెన్ పహాడ్ నవంబర్ 15 నిజం చెప్తాం

రైతులు కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూర్యాపేట రెవెన్యూ డివిజనల్ అధికారి వేణుమాధవ్ అన్నారు గురువారం మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి నిర్వాహకులకు సహకరించాలని ఆయన కోరారు ఐకెపి కేంద్రంలో ధాన్యం కాంటాలను వేగవంతం చేయాలని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధారావతులాలు నాయక్ సివిల్ సప్లై ఆర్ఐ ఐకెపి కేంద్రం నిర్వాహకులు పేర్ల గీత చంద్రకళ లలిత తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## రైతులు పండించిన ధాన్యం అమ్మకానికి రైతులకు టోకెన్ విధానం..



రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు.

రైతులకు టోకెన్ అందించిన. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి.

నేరేడుచర్ల నవంబర్ 14 (నిజం చెబుతాం న్యూస్):

నేరేడుచర్ల మండల వ్యవసాయ రైతులకు దాన్యం అమ్ముకునే రైస్ మిల్లులకు వెళ్లే విధంగా ప్రభుత్వం టోకెన్ విధానం అమలుపరిచింది రైతులందరూ దీనిని తీసుకొని మిల్లర్స్ దగ్గర ధాన్యం అమ్ముకోవాలని ప్రభుత్వం ఆదేశం ప్రకారం గురువారం చిల్లేపల్లి చెక్పోస్ట్ వద్ద రైతులకు టోకెన్ ప్రభుత్వ అధికారులచే ఇవ్వడం జరుగుతుంది రైతులకు టోకెన్ అందిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ మార్కెట్ చైర్మన్ విజయలక్ష్మి నరసింహారావు వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి అధికారులు మండల వ్యవసాయ అధికారి జావిద్ తాసిల్దార్ సురగి సైదులు హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు నేరేడుచర్ల ఎస్సై రవి నాయక్ ఏఈఓ అవినాష్ నాయకులు కౌన్సిలర్ రణపంగా నాగయ్య చెరువు సంఘం చైర్మన్ యామిని వీరయ్య కిసాన్ సెల్ అధ్యక్షుడు కత్తి శ్రీనివాస్ రెడ్డి సహకార సంఘండైరెక్టర్ దేవలపల్లి శంకరాచారి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పాండు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ చింతమల్లసైదులు సిద్ధపంగా రామకృష్ణ వ్యవసాయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్ష తోటే బి ఆర్ ఎస్ నాయకుల పై కేసులు తెలంగాణ వికాస సమితి జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు



పెన్ పహాడ్ నవంబర్ 15 నిజం చెపుతాం:

రాజకీయ కక్షతోటే బిఆర్ఎస్ నాయకుల పై కేసులు పెడుతున్నారని సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు అన్నారు రాజకీయంగా ఎదుర్కోలేక కక్ష సాధింపుకే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరును రిమాండ్ రిపోర్టులో చేర్చడంతో పాటు , బిఆర్ఎస్ నాయకులపై, రైతు నాయకుల పై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారని తెలంగాణ వికాస సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బిట్టు నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులపై జరిగిన దాడులను ఖండిస్తున్నామని దాడులు చేసిన వారిని సాక్షాల ఆధారంగా శిక్షించాలని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దాడికి సంబంధం లేని నాయకులపై కేసులు పెట్టి అరెస్టు చేయాలని చూడడం సమంజసం కాదని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలన్నింటిని ప్రజలు చూస్తున్నారని రానున్న రోజులలో కాంగ్రెస్కు వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజలకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అనవసర విషయాలపై రాద్ధాంతం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఇలాంటి వాటిని ఎప్పటికైనా క్షమించరని అన్నారు. కక్ష సాధింపుతో అరెస్టులకు పాల్పడితే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.. గత ప్రభుత్వం ఇలాంటి చర్యలకు ఎప్పుడు పాల్పడలేదని న్యాయబద్ధంగా వ్యవహరించి అనేక సమస్యలకు పరిష్కారం చూపిందని గుర్తు చేశారు..

## సూర్యాపేట జిల్లా నియోజకవర్గాల మండలాల కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు



కోదాడ, నవంబర్ 14(నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా మండలాల వ్యాప్తంగా నూతన కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు వచ్చేనెల డిసెంబర్14,15,17,18 తేదీలలో జరుపబడనని అడక్ కమిటీ చైర్మన్ ఆర్.భూలోకరావు,జి.కర్తయ్య మరియు సభ్యులు ఒక ప్రకటన లో తెలిపారు.తుంగతుర్తి నియోజకవర్గం 14/12/2024:1)తుంగతుర్తి :ఉదయం8:00గంటలకు 2)తిరుమలగిరి :10:00గంటలకు 3)నాగారం :11:30 గంటలకు 4)మద్దిరాల :మధ్యాహ్నం 1:00,5)అరవపల్లి :2:30 గంటలకు 6)నూతనకల్ :4:00గంటలకు 15/12/2024నాడుసూర్యాపేటనియోజకవర్గం 1)ఆత్మకూర్ :ఉదయం 8:00గంటలకు 2)చివ్వేంల :9:30,3)సూర్యాపేట :11:30

4)పెన్పహడ్ :మధ్యాహ్నం 1:00 5)గరిడేపల్లి:3:00,6)నేరేడుచర్ల :4:007)పాలకీడు :6:00 17/12/2024 నాడు కోదాడ నియోజకవర్గం1)అనంతగిరి :ఉదయం 8:00గంటలకు 2)మోతె :9:303)నడిగూడెం:11:004)మునగాల :మధ్యాహ్నం 12:305)కోదాడ :2:30పీఎం6)చిలకూరు :4:30పీఎం18/12/2024 నాడు హుజుర్నగర్ నియోజకవర్గం1)చింతలపాలెం :ఉదయం 8:00 గంటలకు 2)మేళ్లచెరువు :10:303)మట్టంపల్లి :మధ్యాహ్నం 12:30,4)హుజుర్నగర్ :3:00 గంటలకు నిర్వహిస్తామని ఆడహాక్ కమిటీ వారు ప్రకటనలో తెలిపారు.

## ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



కోదాడ, నవంబర్ 14(నిజం చెపుతాం)

డీజీఎం లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ ఇంచార్జ్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల వేషధారణ ఎంతో ఆకట్టుకుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుల్లయ్య మాట్లాడుతూ నెహ్రూ చేసినటువంటి సేవ భారతదేశానికి ఎంతో విలువైనది అని అన్నారు. మొదటి ప్రధానిగా భారత దేశ అభివృద్ధికి ఎంతో పాటుపడిందని కొనియాడారు. పిల్లలను ఉద్దేశించి నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పారు. ప్రతి పిల్లవాడు నెహ్రూని ఆదర్శంగా తీసుకుని ఎదగాలని అన్నారు. అందరూ నెహ్రూ దారిలో నడవాలని అన్నారు. విద్యార్థుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ధూపహాడ్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



పెన్ పహాడ్ నవంబర్ 14(నిజం చెపుతాం)

మండల పరిధిలోని ధూపహాడ్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఇటిక నగేష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి మేధావులని మంచి క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు నెహ్రు చేసినటువంటి సేవ భారతదేశానికి ఎంతో విలువైనది అని అన్నారు. మొదటి ప్రధానిగా భారత దేశ అభివృద్ధికి ఎంతో పాటుపడిందని కొనియాడారు. పిల్లలను ఉద్దేశించి నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పారు. ప్రతి పిల్లవాడు నెహ్రూని ఆదర్శంగా తీసుకుని ఎదగాలని అన్నారు. అందరూ నెహ్రూ దారిలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రజియా మేడం, అంగన్వాడీ టీచర్ నిమ్మల లీల, చెరుకుపల్లి ధనలక్ష్మి, కోయ పెద్ద పోలు సునీల్, నాగమణి, గోపగాని మనోజ్, విద్యార్థిని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ ఫ్యామిలీ స్కూల్ లో బాలల దినోత్సవం వేడుకలు




కోదాడ, నవంబర్ 14(నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని హెూలీ ఫ్యామిలీ స్కూల్ లో గురువారం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మండల విద్యాశాఖ అధికారిగా, జిల్లా విద్యాశాఖ అధికారిగా తమ తమ బాధ్యతలను నిర్వహించటం జరిగింది. అంతే కాకుండా పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించటం జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో పి స్కూల్ కరస్పాండెంట్ ఆర్.సువర్ణబాబు, ప్రిన్సిపల్ డి.సైదులు యాదవ్, హైస్కూల్ ఇంఛార్జి టి. అంజయ్య డైరెక్టర్లు జి.నందకిషోర్,కె.చంద్రశేఖర్ పాల్గొని బాల్యం గొప్పతనాన్ని గురించి జవహర్ లాల్ నెహ్రూ గురించి విద్యార్థులకు వివరించటం జరిగింది. అంతేకాకుండా విద్యార్థులు తమ తమ అనుభవాలను అందరితో పంచుకోవటం జరిగింది.

## నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద బారీగా ట్రాఫిక్ జామ్..



రహదారి వెంట భారీగా ధాన్యం ట్రాక్టర్ల

మిర్యాలగూడ- కోదాడ రహదారిపైన బారులుదీరిన వాహనాలు .

నేరేడుచర్ల, నవంబర్ 14( నిజం చెపుతాం న్యూస్):

ధాన్యం ట్రాక్టర్లకు టోకెన్ల విధానం అమలు చేయడంతో గురువారం మండలంలోని చిల్లేపల్లి వద్ద భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ఈ సందర్భంగా మిర్యాలగూడ కోదాడ ప్రధాన రహదారిపైన వాహనదారుల తీవ్ర ఇక్కట్లకు గురైనారు. మిర్యాలగూడలోని రైస్ మిల్లులకు వెళ్లే ధాన్యం ట్రాక్టర్లకు మండలంలోని చిల్లేపల్లి చెకోపోస్టు వద్ద అధికారులు టోకెన్ల విధానం అమలు చేశారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ధాన్యం ట్రాక్టర్లు ప్రధాన రహదారి వెంట సుమారు కిలోమీటర్ దూరం బారులు తీరాయి. మరి కొంత మంది ధాన్యం ట్రాక్టర్ల డ్రైవర్ల ముందుగా వెళ్లాలని అతి ఉత్సహాంతో రెండవ వరసలో రావడంతో ఎదురుగా వస్తున్న వాహనాలకు ఇబ్బందులు ఏర్పడి ప్రధాన రహదారిపైన సుమారు ఐదు వరసల ట్రాఫిక్ జాం కావడంతో సుమారు గంట సేపు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ రవిందర్ నాయక్ అక్కడి చేరుకొని ట్రాఫిక్ను క్లీయర్ చేయించారు. మరో కొద్ది రోజులు పాటు ముమ్మరంగా వరి కోతలు సాగే అవకాశం ఉన్నందున ధాన్యం ట్రాక్టర్లకు వెంట వెంటనే టోకెన్లను అందించి మరోసారి ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మట్టెనగుట్టను అక్రమంగ లీజు పేరుతో తోవ్వుతు మట్టిని అమ్ముకుంటున్న వారిపై చర్య తీసుకోవాలి



రైతుల పొలాలను ఖరాబు చేస్తూ, వృత్తిదారులను ఇబ్బంది పెడుతున్న మైనింగ్ లీజు దారుల లీజును రద్దు చేయాలి

సిపిఎం, గ్రామ ప్రజల డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 14(నిజం చెపుతాం)

భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని కనుముకుల రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 130 లోని సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మట్టెనగుట్టను కొల్లగొట్టడానికి అక్రమ దారులకు ఇచ్చిన లీజును వెంటనే రద్దు చేయాలని,అక్రమంగా మట్టిని అమ్ముతూ వారిపై చర్య తీసుకోవాలని, గుట్టను తొవ్వుతూ వరిచేలను కరాబు చేస్తూ, వృత్తిదారులను, ప్రజలను ఇబ్బంది పెడుతున్న లీజు దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. గురువారం సిపిఎం, వృత్తి సంఘాలు, గ్రామ రైతులు, ప్రజల ఆధ్వర్యంలో అక్రమంగా తవ్వుతున్న గుట్టను పరిశీలించి నిరసన తెలియజేయడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టూరా పచ్చటి పొలాల మధ్యన గ్రామ ప్రజలందరికీ వృత్తిదారులకు, రైతులకు తమ గొర్రెల, మేకలను, అవులను, బర్రెలను, గేదెలను మేపుకోని వాటి ద్వారా తమ కుటుంబాలను పోషించుకోవడానికి ఉపయోగపడుతున్న గుట్టను అక్రమ దారులకు ఏ విధంగా లీజుకి ఇస్తారని వారు ప్రశ్నించారు. సంవత్సరాల నుండి పచ్చి మేతను అందిస్తున్న ఈ గుట్టలను గ్రామ ప్రజలకు తెలవకుండా కొంతమంది తమ తప్పుడు పద్ధతులతో పెట్టుబడిదారులతో కుమ్మక్కై ఎట్లా లీజుకి ఇచ్చారని అన్నారు. సహజంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను నాశనం చేసి చెట్లను నరికి,మట్టిని తవ్వి,గుట్టల అవశేషాలను మాయం చేసే ప్రయత్నాలను గ్రామ ప్రజలు, రైతులు వృత్తిదారులు ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలకు తెలియకుండా జిల్లా పర్యావరణ శాఖ, మైనింగ్ శాఖ, రెవెన్యూ డిపార్ట్మెంట్ ఈ ప్రాంతం గురించి తెలవని పెట్టుబడిదారులకు అనుకూలంగా తీర్మానాలు చేసి ఎట్లా లీజుకి ఇచ్చారని ప్రశ్నించారు. గుట్టలను మైనింగ్ కోసం లీజుకు ఇవ్వడం వల్ల పరిశ్రమ నుండి వెదజల్లే దుమ్ము ధూళితో పంట పొలాలు నిండి నాశనం అవుతాయని అన్నారు. దాంతోపాటు గొర్రెలు,మేకలు,పాడి పశువులు శ్వాస జీర్ణకోశ వ్యాధులతో గర్భస్రావాలతో అనేక రోగాల బారిన పడి మరణిస్తాయని అవుతోందని వెలిబుచ్చారు.ప్రజలు కూడా అనేకమైనా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొని ఆస్థినష్టంతో పాటు ప్రాణనష్టం జరుగే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. క్వారీ పేరుతో లీజుకు తీసుకొని దొంగ సాటుగా మట్టిని ఎట్లా అమ్ముకుంటారని వారు ప్రశ్నించారు. చుట్టుపక్కల ఉన్న రైతులు మట్టిని తీయవద్దు అని అంటే దాడి చేయడానికి లీజు దారులు ప్రయత్నిస్తున్నారు అన్నారు. ఈ గుట్టను గతంలో భూమిలేని నిరుపేద ముస్లింలకు మూడు ఎకరాలు ఇచ్చారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము అధికారులు అక్రమంగా మైనింగ్ కోసమిచ్చిన లీజున రద్దు చేయాలని వెంటనే అక్రమంగా తవ్వుతున్న లీజుదారులు ఈ ప్రాంతాన్ని కాలిచేసి వెళ్లిపోవాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నెలికంటి జంగయ్య, గ్రామ రైతులు, వృత్తిదారులు ప్రజలు కోట భూపాల్ రెడ్డి, బోయపెల్లి పురుషోత్తం రెడ్డి, సుక్క శంకరయ్య, సుక్క ఇస్తారి, సుక్క అచ్చయ్య, సామల నర్సిరెడ్డి, కోట జనార్ధన్ రెడ్డి, సుక్క ముత్తయ్య, కోట చిన్న భూపాల్ రెడ్డి, మంటిపల్లి ఐలయ్య, కొత్త యాదయ్య, మంటిపల్లి రాములు, కేఐల్ రెడ్డి, మేకల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్,కల్యాణ లక్ష్మి పేదలకు వరం



పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట,నవంబర్ 14(నిజంచెపుతాం)

ముఖ్యమంత్రి సహాయనిధి, కల్యాణ లక్ష్మి నిరుపేదలకు వరమని, పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పటంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజపేట మండలానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు,బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.బడుగు బలహీన వర్గాల ప్రజా సంక్షేమమేలక్ష్యంగా ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందన్నారు. నియోజకవర్గానికి త్వరగా చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలేరు నియోజకవర్గం తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ నాయక్,నమలె కేదారి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంజ నరేష్,బల్లయాదేశ్ తదితరులు పాల్గొన్నారు.

# టిజిపిఎస్ గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా పగడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లాలో 9 కేంద్రాల్లో పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు 2173.**
**- అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి.**
**- అభ్యర్థులు ఒరిజినల్ ఐడీలతో**
**- పరీక్ష కేంద్రం కు రావాలి.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





ఏటూరునాగారం(ములుగు) నవంబర్14 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరోటీజీపీఎస్సీ గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో టిజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్స్, డిపార్ట్మెంటల్ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు తో కలసి ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 7 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 9 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 2173 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరువుతున్నట్లు తెలిపారు. 9 మంది పరిశీలకులు, చీఫ్ సూపరింటెండెంట్స్ 9, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 3 , డిపార్ట్మెంటల్ అధికారులు 10, ఇన్విజిలేటర్లు, ఫ్లోర్ ఇన్విజిలేటర్లు 120 లను నియమించినట్లు తెలిపారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ పోలీస్ ఎస్కార్ట్ భద్రతతో తరలించడానికి క్లోస్డ్ వాహనాలు ఏర్పాటుతో పాటు ఇద్దరినీ రూటు అధికారులను నియమించామని తెలిపారు. 8 మంది దివ్యాన్గ అభ్యర్థులు పరీక్ష కు హాజరవుతున్నారని వారికి ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన వారిని స్క్రైబ్స్ గనియమించనున్నట్లు తెలిపారు. దివ్యాన్గులకు ప్రత్యేక గదిని కేటాయించాలని, వారికి అదనంగా 50 నిమిషాలు సమయం ఇవ్వాల్సి ఉందని అన్నారుపరీక్ష పూర్తి అయ్యేవరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని సూచించారు. ప్రతి 30 నిమిషాలకు బెల్ కొట్టాలని, ముగింపుకు 5 నిమిషాల ముందు వార్నింగ్ బెల్ కొట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలన్నారు. అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని వైద్యాధికారికి సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను నిశిత పరిశీలన తదుపరి అనుమతించాలని, తనిఖీ కొరకు పురుషులకు, మహిళలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రం ముందర, చీఫ్ సూపరింటెండెంట్ హాలు, పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతి అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి వ్యర్థాలు, పేపర్లు లేకుండా పరిశుభ్రం చేయాలని అన్నారు. ప్రశాంత వాతావరణం కోసం అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, అలాగే పరీక్షా కేంద్రం పరిసరాల్లోని జిరాక్స్ కేంద్రాలను మూసేయ్యాలని సూచించారు. పరీక్ష సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఏఎన్ఎం, మందులను అందుబాటులో ఉంచాలన్నారు.అనంతరం ఏర్పాట్లు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.తేది 17.11.2024 న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష ( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు), సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ -2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్ష ( పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని, తేది 18.11.2024 న ఉదయం 10. 00 గంటలనుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని కలెక్టర్ తెలిపారు. టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షలు సజవుగా,ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులెవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరు అని తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో %×ఐ% కార్డ్ని మాత్రమే పరీక్ష హాల్లోకి తీసుకెళ్లాలి. అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే వ్రాయాలి. సెల్ఫోన్, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్ తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. ఈ సమావేశం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం,కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ శివ కుమార్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ మీడియా జర్నలిస్టుల ఆవిర్భావ సభను విజయవంతం చేయండి



తొర్రూర్ నవంబర్ 14 (నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా తోరూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో డిజిటల్ మీడియా జాతీయ నాయకులు చందా శ్రీనివాస్ రావు,డిజిటల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ ల ఆధ్వర్యంలో మానుకోట డిజిటల్ మీడియా ఆవిర్భావ సభ, జెండా ఆవిష్కరణ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిజిటల్ మీడియా జాతీయ నాయకులు చందా శ్రీనివాస్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోకులు సంయుక్తంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులకు ఇప్పటివరకు తగిన న్యాయం జరగలేదని పేర్కొంటూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ డీఎంజేయు సెప్టెంబర్ 20, 2024న హనుమకొండలో పురుడు పోసుకుందని తెలుపుతూ ఈనెల 17న మానుకోట జిల్లాలో డిజిటల్ మీడియా ఆవిర్భావ సభ, జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ ఆవిర్భావ సభకు డిజిటల్ మీడియా జర్నలిస్టు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్-143 జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల వినోద్ రెడ్డి, మీడియా ప్రతినిధులు యాకాంతం, మహమ్మద్ అమీర్, పెందోట కిషన్ రావు, యశ్వంత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహ రహిత నగరంగా... తీర్చిదిద్దుతాం మేయర్ బంగి అనిల్ కుమార్



రామగుండం నవంబర్ 14 (నిజం చెపుతాం) రామగుండం ను మధుమేహం రహిత నగరం గా తీర్చిదిద్దడానికి అందరం కలిసి కృషి అన్ చేద్దామని నగర మేయర్ బంగి అనిల్ కుమార్ ,ఎ సి పి మడత రమేష్ పిలుపునిచ్చారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. లక్ష్మీ నగర్, రీగల్ షూ మార్ట్ నుండి నగర పాలక సంస్థ కార్యాలయ%శీ% వరకు, 2 కె రన్ నిర్వహించారు. అనంతరం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఆరోగ్యకరమైన అలవాట్లు, వ్యాయామం, క్రమం తప్పని ఔషధ సేవనం మధుమేహాన్ని నియంత్రించవచ్చని మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. మధుమేహం బారిన పడకుండా ముందు నుంచే జాగ్రత్త పడాలని సూచించారు. ఎ సి పి మడత రమేష్ మాట్లాడుతూ... రామగుండం నగరాన్ని మాదక ద్రవ్యాల రహిత నగరంగా తీర్చిదిద్దడానికి పోలీస్ యంత్రాంగం కృషి చేస్తున్నదని అన్నారు. మాదక ద్రవ్యాల ఉనికి, రవాణా కు సంబందించి ఏదైనా సమాచారం తెలిస్తే పోలీస్ శాఖకు అందించి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోదావరి ఖని వన్ టౌన్ సి.ఐ ఇంద్రసేనా రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మల్లిఖార్జున్,బంక రామస్వామి, చంద్రమౌళి,రాజేందర్, వీరేశం,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రామగుండం శాఖ అధ్యక్షులు క్యాస శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**- ఎస్సీ ఎస్టీ ల భూములను కబ్జా చేసిన భూమాపియా దారులను కటకటాల్లోకి వేయాలి.**
**- విచారణ జరిపించి ఎస్సీ ఎస్టీ ప్రజలకు పాస్ బుక్కులు ఇప్పించి వారి భూములకు రక్షణ కల్పించాలి.**
**- జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కోరిన, కత్తి వెంకన్న, బోడ రమేష్ నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (నిజం న్యూస్) గూడూరు మండలం మచ్చర్ల లోని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ను వారి నివాసంలో కలిసి మహబూబాబాద్ లోని పాత కలెక్టర్ ఆఫీస్ పక్కన సర్వేనెంబర్ 286లో పట్టా భూమిలో కత్తి ఎల్లమ్మ కత్తి వెంకన్న తమ చేనులో పనిచేస్తుండగా నాగుల కొమురయ్య, నాగేశ్వరరావు, వీరయ్య, వెంకట లక్ష్మణ, వీరయ్య వీరి కొడుకులు, ఎండి షరీఫ్ మరి కొంతమందితో వచ్చి కులం పేరుతో దూషించి దాడి చేసిన వారిపై అట్రాసిటీ నమోదు చేయాలని కోరారు. మానుకోట గిరిజన జిల్లాలో ఎస్సీ ఎస్టీల భూములు ఆక్రమణలకుగురికాకుండారక్షణకల్పించాలి.అదేవిధంగామహబూబాబాద్ గిరిజన జిల్లాలో కొంతమంది భూ కబ్జాదారులు నకిలీ ధ్రువపత్రాలు సృష్టించుకుని రెవెన్యూ అధికారులను, సబ్ రిజిస్టర్ అధికారులను, మున్సిపాలిటీ అధికారులను ప్రలోభ పెట్టి లక్షల రూపాయలలో వారికి ఆశ చూపి అక్రమ అనుమతులు పొందుతున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కి ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న ఫలితం లేకపోయింది. అందువల్ల మహబూబాబాద్ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ అక్రమలకు గురికాకుండా ఎస్సీ ఎస్టీ ప్రజలకు న్యాయం జరిగేలా జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అదేవిధంగా మానుకోట జిల్లాలో ఉన్నటువంటి భూ మాఫియా దారులను భూ కబ్జా కోరులను కటకటాల్లోకి వేయాలని కోరారు. దీనికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు



జాటోత్ హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించి వెంటనే జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశాలు జారీ చేస్తానని గిరిజన జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.

## మానుకోట జిల్లా నూతన అదనపు కలెక్టర్( రెవెన్యూ) గా బాధ్యతలు స్వీకరించిన, కే వీర బ్రహ్మాచారి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, .నవంబర్ 14, (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా నూతన అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్క పులాబొకె అందజేసిన కె.వీర బ్రహ్మాచారి.గతంలో ఆయన జయశంకర్ భూపాలపల్లి, మెదక్, సూర్యాపేట, రెవెన్యూ డివిజనల్ అధికారిగా, నల్లగొండ జడ్పీ సీఈవోగా పనిచేశారు.

# హామీలు మాటలు వరకే కోటలు గడుపుతున్న రేవంత్ సర్కార్

తొర్రూర్ నవంబర్ 14 (నిజం చెప్పుతాం) రాష్ట్రంలో అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అనేక హామీలు గ్యారంటీలు ఇచ్చి ఏడాది కావస్తున్నా ఈనాటికీ హామీల అమలులో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తిగా వైఫల్యం చెందిందని,అతి కొద్ది కాలంలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకొని అభాసుపాలు అవుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి తెలిపారు.ఈరోజు తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన బీజేపీ సంస్థాగత పర్వం-వర్కషాప్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావొస్తున్నదని, బూత్ కమిటీల నియామకం త్వరగా పూర్తి చేసి అనంతరం మండల, జిల్లా అధ్యక్షుల నియామకం ఈనెలాఖరులో జరుగుతుంది అని తెలిపారు.ప్రజాస్వామ్య బద్దంగా,పార్టీ రాజ్యాంగానుసారంగా ప్రతీ మూడేళ్లకోసారి సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించడం బీజేపీ ఆనవాయితీ అని తెలిపారు.పార్టీ సంస్థాగత ఎన్నికలు ఈనెలాఖరులో ముగిసిన తర్వాత వచ్చే నెల ఒకటి నుంచి ఏడు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ పాదయాత్రలు చేపట్టనుందని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పై వ్యక్తమవుతున్న ప్రజా వ్యతిరేకతను అందిపుచ్చుకుని, ప్రజలకు రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీల అమలు కోసం క్షేత్ర స్థాయిలో పోరుబాట



పట్టబోతుంది అని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు గట్టు రాంబాబు,కాగు నవీన్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్,రాయపురం రాజకుమార్, విష్ణు వర్ధన్ చారి,విజయ్ కుమార్, చలపతి రాజ్, సంతోష్, శ్రీనాథ్, రవితేజ,భషీర్,శివ, సురేష్, భాస్కర్, శ్రీనివాస్ చారి,కడెం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థ హైస్కూల్ లో స్వయంపాలన దినోత్సవం



తొర్రూరు నవంబర్ 14 (నిజం చెప్పుతాం) భారతదేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు,బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణ కేంద్రంలోని సిద్దార్థ హై స్కూల్ లో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా రోజువారికి భిన్నంగా పాఠశాలకు చెందిన దాదాపు 33 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులై తరగతులలో బోధించారు. డీఈవోగా సౌజన్య, ప్రిన్సిపాల్ గా లోకేష్ వ్యవహరించారు.బోధనా వృత్తి అన్ని వృత్తుల కంటె ఎంతో కఠినమైనదని,ఎన్నో సవాల్లతో కూడుకున్నదని అందుకు ఉపాధ్యాయులు ప్రతి రోజూ ఎంత సాధన చేయవలసివస్తున్నదో ఈ ఒక్క రోజు అనుభవం మాకు తెలియజేసినదని ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ముత్తినేని జయప్రకాశ్ మాట్లాడుతూ విద్యార్థులు తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించడం గర్వకారణమన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన యాక్టింగ్ టీచర్స్ కు బహుమతులతో పాటుగా ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వర రావు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలల ఈ సమాజానికి అమూల్యమైన సంపద..

**- వారంతా తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి.**
**- జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్**





ఏటూరునాగారం(ములుగు)నవంబర్14 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో జిల్లా సంక్షేమ అధికారి శిరీష అధ్యక్షతన జాతీయ బాలల హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలలు ఈ సమాజానికి అమూల్యమైన సంపద అని,వారంతా తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలనీ, అప్పుడే సమాజంలో బాలల పైన హింస తగ్గే అవకాశం ఉంది అని అన్నారు. బాల బాలికలు ఎలాంటి వివక్షకు గురికాకుండా చక్కగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.ములుగు జిల్లా మారుమూల ప్రాంతమైనప్పటికీ ఇక్కడి పిల్లలు చక్కగా చదువుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. అనంతరం ఆర్జేడీ ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ బాల బాలికలు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్న ఎదగాలని, ఈ సమాజం లో ఉన్న మూఢ కట్టుబాట్లను చేరిపివేసి సమాజం లో ఉన్నతంగా అభివృద్ధి చెందాలని సూచించారు. బాలల తమ హక్కుల పైన అవగాహన కలగి ఉంటే తద్వారా చట్టపరమైన సహకారాన్ని పొందడానికి వీలుంటుందని అన్నారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి . శిరీష మాట్లాడుతూ జిల్లా లో ఉన్న పిల్లలంతా సమ్మక్క సారలమ్మ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ధైర్యంతో సమాజం లో ఎదగాలని అన్నారు.అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ మాట్లాడుతూబాలల పరిరక్షణ విభాగము జిల్లా మరియు చైల్డ్ హెల్ప్ లైన్ లో ఆధ్వర్యం లో జిల్లాలో అందిస్తున్న బాలల రక్షణ సేవలను గురించి వివరించారు.అనంతరం ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా నుండి జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులను విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో చిన్నారులు తమ మాట,ఆట, పాటలతో కార్యక్రమాన్ని హోరెత్తించారు.ఆ తదనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యం లో రూపొందించిన బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో సీడీపీవో లు జి.మల్లీశ్వరి, ఈపి ప్రేమలత, ధనలక్ష్మి బాల సదనం సూపరింటెండెంట్ సుమతి, సూపర్వైజర్ రమాదేవి, డిసిపియు సి హెచ్ ఎల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్



రామగుండం. నవంబర్, 14 (నిజం చెపుతాం) స్థానిక గోదావరిఖని బస్టాండు డ్రైవరు బ్రహ్మయ్య, ఆటో లో ప్రయాణికులు తమ విలువైన సెల్ ఫోన్ ను మరిచిపోయారు. అరమల రమేష్ అనే నాకు, ఫలానా వాళ్లు ఫోన్ మర్చిపోయినని నాకు చెప్పగానే.. నేను వెంటనే స్పందించి, దాంట్లో నాకు తెలిసిన వ్యక్తి రామకృష్ణ అనే తమ్ముడు ఆటోలో ఏకంగా అతనికి దొరికింది. అతని ఇంటి వద్దకు నేనే వెళ్లి తమ్ముని పిలిచి తమ్ముడు ఫలానా, వాళ్లు మన సెల్ అనగానే, అన్న తీసుకో అని ఆ సెల్ ఫోన్,నాకు ఇచ్చి నేను ఆ ప్రయాణికులను పిలిచి భూమన్న ద్వారా.. ఆ సెల్ పోగొట్టుకున్న ప్రయాణికులకు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రయాణికులు ఆటో డ్రైవర్లను మరియు నన్ను చాలా అభినందించడం జరిగింది.నేను మొన్న కూడా.. ఒక ఇద్దరు స్త్రీలు బ్యాగు పోగొట్టుకుంటే, అందరికీ మెసేజ్ ల ద్వారా.. పంపించి వాయిస్ మెసేజ్ ద్వారా ఆ బ్యాగు దొరకబట్టి ఇవ్వడం జరిగింది. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇలాగే మనం, ముందు డ్రైవర్లు ఎవరైనా వస్తువులు మన ఆటోలో మరిచిపోయినచో, తమ కర్తవ్యం గా భావించి ప్రయాణికులకు అందజేసి, మన నిజాయితీని నిరూపించుకోవాలని, ప్రతి ఒక్క డ్రైవర్ను మన రామగుండం ఆటో డ్రైవర్ తరపున కోరుకుంటున్నాను.

# పుట్టిన బిడ్డకు టీకాలు వేయించాలి....

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 14 (నిజం చెపుతాం)కనీస వ్యాయామం పరిమిత భోజనం, ముందస్తు జాగ్రత్తలు పాటించి మధుమేహం వ్యాధి రాకుండా రక్షణ పొందాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.నవంబర్ 14న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా జరుపుకునే బాలల దినోత్సవం అదే రోజు ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నర్సింగాయ పల్లి వద్ద ఉన్న మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్య, జిల్లా సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించిన కార్యక్రమానికి కలక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పుట్టిన పిల్లలకు టీకాలు ఎంత అవసరం, వాటిని నిర్లక్ష్యం చేస్తే ఎంతటి అనర్థాలు వస్తాయి అనేది వైద్య కళాశాల విద్యార్థులు చిన్న నాటిక ద్వారా అక్కడ వచ్చిన పిల్లల తల్లులకు వివరించారు.చిన్న పిల్లల ద్వారా కలక్టర్ కేక్ కట్ చేయించి వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలక్టర్ మాట్లాడుతూ నేడు భారత దేశం పోలియో రహిత దేశంగా అవతరించినందుకు ప్రతి ఒక్కరం గర్వంగా చెప్పుకుంటున్నామని అందుకు ప్రధాన కారణం పోలియో చుక్కల కార్యక్రమాన్ని దేశంలో విజయవంతం చేయడమే అని అన్నారు.పిల్లలకు పోలియోతో పాటు ప్రాణాంతక ఎన్నో వ్యాధుల నుండి టీకాలు సకాలంలో క్రమం తప్పకుండా ఇవ్వడం వల్ల ఆరోగ్యవంతులుగా మార్చవచ్చని చెప్పారు.నిమోనియా అనే వ్యాధి దేశంలో ఉందని నిమోనియా వ్యాధి నివారణకు వాడే టీకా ఖరిదైనప్పటికి ప్రభుత్వ ప్రాథమిక కేంద్రంలో పిల్లలకు టీకా ఉచితంగా ఇస్తున్నట్లు గుర్తు చేశారు. బిడ్డ పుట్టినప్పటి నుండి సమయానుసారంగా ఇవ్వాల్సిన టీకాలు సకాలంలో ఇప్పించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా మార్చాలని సూచించారు.నవంబర్ 14 న ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం సైతం ఉందని తెలిపారు. దేశంలో రోజురోజుకు మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, మధుమేహం వ్యాధి కలిగిన వారు ప్రపంచంలో భారతదేశం 2వ స్థానంలో ఉందని, భారత దేశంలో తెలంగాణ 3వ స్థానంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి రోజూ కొద్దిపాటి వ్యాయామం చేసుకొని పరిమితమైన ఆరోగ్యవంత మైన ఆహారపు అలవాట్లు చేసుకుంటే మధుమేహం వ్యాధిబారిన పడకుండా కాపాడుకోవచ్చని తెలిపారు.వనపర్తి జిల్లాలో మధుమేహం వ్యాధి నివారకు 30 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికీ మధుమేహ పరీక్షలు ఇంటింటికి వెళ్లి నిర్వహించే కార్యక్రమం కొనసాగుతుందని త్వరలో పూర్తి చేసి మధుమేహం బారిన పడిన వారికి చికిత్సలు ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని సూచించారు. అనంతరం సాంస్ అనే ఊపిరితిత్తుల వ్యాధిపై అవగాహనకు సంబంధించిన పోస్టరును వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు.వనపర్తి జిల్లాకు కలెక్టరు గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వైద్య రంగానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఒ.పి. బయట పెట్టించడం వల్ల చాలా మేలు జరిగిందని, దూర ప్రాంతాల నుండి వచ్చే గర్భిణీ, బాలింతలకు 50 స్టీల్ బెంచ్ లు, లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు, ఆసుపత్రిలో సరిపడ మరుగుదొడ్లు, సరైన ఎదుగుదల లేని పిల్లలకు ప్రత్యేకమైన వైద్యం అందించేందుకు ఎన్.ఆర్.సి. కేంద్రం ఏర్పాటు చేయించినందుకు జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కలక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో మధుమేహ పరీక్షలు



చేయించుకున్న కలక్టర్ ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తిరిగి పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కంటి శస్త్ర చికిత్స ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు.ఆపరేషన్ థియేటర్లో ఉండాల్సిన అన్ని వైద్య పరికరాలు పెట్టించి త్వరలో ప్రారంభం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, రాంచందర్ రావు, పరిమళ, మెడికల్ ఆఫీసర్, వైద్యులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# రైజింగ్ స్టార్, లిటిల్ చాలెంజర్స్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు







మహాదేవపూర్(భూపాలపల్లి) నవంబర్ 14 (నిజం చెపుతాం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైజింగ్ స్టార్ మరియు సూరారం గ్రామంలో గల లిటిల్ చాలెంజర్స్ ప్రైవేటు విద్యాలయం లలో భారత మాజీ ప్రధాని జహర్ లాల్ నెహ్రూ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని,బాలల దినోత్సవ వేడుకలు, విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. నెహ్రూ గారికి పిల్లలతో ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తూ ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రు చిత్ర పాటానికి, విద్యార్థిని విద్యార్థులు, మరియు ఉపాధ్యాయ బృందం పూలమాల వేసి నివాళు లర్పించారు. పాఠశాలలో విద్యార్థులే టీచర్ల మాదిరి స్వయంపాలన చేసి చిన్నారులకు పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థుల ఫ్యాషన్ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజులా రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# ఘనంగా నెహ్రూ జయంతి

## - గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 14 (నిజం చెపుతాం)గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు చాచా నెహ్రు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించిన జరిగినది.నేటి బాలలే... రేపటి పౌరులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.చిల్డ్రన్స్ డే లేదా బాలల దినోత్సవం... ఈ పండుగ కేవలం పిల్లల కోసం ఏర్పాటు చేసినది. మన దేశంలో ఉన్న ప్రతి బిడ్డా ఆనందంగా ఉండాలన్న నెహ్రూ ఆకాంక్ష రూపమే ఈ చిల్డ్రన్స్ డే. మన దేశ మొదటి ప్రధాన మంత్రి అయినా జవహర్ లాల్ నెహ్రూకి పిల్లలంటే ఎంతో ప్రేమ. వారు కనిపిస్తే చాలు ఆయన మనసు కరిగిపోయేది. అందుకే ఆయన పుట్టిన రోజున అంటే నవంబర్ 14న భారతదేశంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటాం. చాచా నెహ్రూ కోరిక ప్రకారం పిల్లలకు వారి హక్కులు, విద్యా, సంక్షేమం అన్ని సవ్యంగా అందాలి. అలా అందించే బాధ్యత ఈ ప్రభుత్వం, పెద్దలు, సమాజానిదే.



రాజ్యాంగం కూడా పిల్లల కోసం కొన్ని హక్కులను కల్పించింది. ఆ హక్కుల వారికి అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



## - అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 14 (నిజం చెపుతాం)అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం లో అలంపూర్,వడ్డేపల్లి,ఉండవెల్లి,రాజోలి,మండలాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫాండ్ పంపిణీ చేస్తూ ,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ (98 లక్షల 11 వేల 368 రూపాయలు )చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుబి

# అభయాస్తం ద్వారా ఆర్థిక సాయం

గోపాల్ పేట్ మండలం రిపోర్టర్ నవంబర్ 14 (నిజం చెపుతాం) గోపాల్ పేట్ మండలం మున్ననూరు గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి(60)అనారోగ్యం తో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద సత్య శీల రెడ్డి తెలుపగా వెంటనే స్పందించి ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లాగా వారు తక్షణమే స్పందించి బాధితుడి కుటుంబానికి అభయహస్తం ద్వారా రు.5000 రూపాయలు ప్రకటించారు,ఈ యొక్క ఆర్థిక సాయం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్ననూర్ గ్రామ అధ్యక్షుడు డి.ధీరమల్లు యాదవ్,గోవర్ధన్ రెడ్డి,శ్రీనివాసులు,వెంకట్రాంరెడ్డి



రాములు,బుచ్చరెడ్డి,దయాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేత





కల్వకుర్తి ప్రతినిధి సిద్దిక్ నవంబర్ 14 ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణం లోని ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ( కేజీబివి ) లో భారత దేశ ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలలో భాగంగా బాలుల దినోత్సవం సందర్బంగా చదువులలో, ఆటలలో రాణిస్తున్న విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డా.అరిఫుద్దన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు చదువులలో అని రంగాలలో రాణించాలని విద్యార్థులను కోరారు. భవిష్యత్తులో విద్యార్థులకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. అరిఫుద్దన్, ప్రగతి ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల( కళాశాల ), ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటి రూపాయలకు పైగా విలువైన గంజాయి దగ్ధం



## - మహబూబాబాద్ జిల్లా పోలీసులు.
## - జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సీజ్ చేయబడిన ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల తొంబై మూడు వేల రూపాయలు (1,28,93000/-) విలువైన గంజాయిని జిల్లా పోలీసులు పోలీసులు దగ్ధం చేశారు.కాకతీయ మెడిక్లీన్ ఏజెన్సీ, ఊర్సుగుట్ట, హన్మకొండలోమహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ డ్రగ్ డిస్పోసల్ కమిటీ అధికారి ఆదేశాల మేరకు డ్రగ్ డిస్పోసల్ కమిటీ సభ్యులు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నైయ్య, డిఎస్పీ తిరుపతి రావు సమక్షంలో 515 కేజీ 720 గ్రాముల గంజాయి దహనంచేశారు.మహబూబాబాద్ జిల్లా పోలీసులు జిల్లావ్యాప్తంగా గత కొంతకాలంగా నిర్వహించిన వివిధ దాడుల్లో పట్టుబడిన భారీ మొత్తంలో ఈరోజు ధ్వంసం చేశారు.కాలిపోయిన గంజాయి విలువ 1,28,93000/- ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లో నమోదు అయినా 24 కేసులలో మొత్తం 515 కిలోల730 గ్రామ్స్ గంజాయిస్వాధీనంచేసుకున్నామన్నారు. గంజాయి, ఇతర డ్రగ్స్ను రవాణా చేసిన వారిపై కఠిన చర్యల తీసుకుంటామని తెలిపారు.గంజాయి దగ్ధం చేయు కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీ తిరుపతి రావు, సీఐ డి సి ఆర్ పి సత్యనారాయణ, సీఐ టౌన్ పెండ్యాల దేవేందర్, సీఐ డోర్నకల్ రాజేష్, సీఐ గూడూరు బాబు రావు, సీఐ బయ్యారం రవి పాల్గొన్నారు.

# నెహ్రూ జన్మదిన వేడుకలు....

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 14 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య స్థానిక కౌన్సిలర్ సత్యం సాగర్ గారు పాల్గొని మున్సిపల్ కౌన్సిలర్స్ లక్ష్మీ రవి యాదవ్ జయసుధ మధు గౌడ్ సత్యమ్మ శరవంద భువనేశ్వరి శ్యామ్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి ఎండి రహీం టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి గురువారం రోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్



మాట్లాడుతూనవంబర్ 14న బాలల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా అత్యంత సంతోషంగా ఓ వేడుకలా జరుపుకుంటాం. స్వాతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజునే బాలల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఆయన జన్మదినాన్ని 'చిల్డ్రన్స్ డే'గా నిర్వహించుకోవడానికి బలమైన కారణం ఉంది. ప్రపంచ దేశాలన్నీ నవంబర్ 20న బాలల దినోత్సవం జరుపుకుంటాయి.. కానీ, భారత్‌లో మాత్రం ఆరు రోజులు ముందుగానే దీన్ని నిర్వహించుకుంటారు.

# పారిశుద్ధ కార్మికుల జీతాలు పెంచాలి



## - సురేష్ రాష్ట్ర కార్యదర్శి.

రేవల్లి మండలం రిపోర్టర్ నవంబర్ 14 (నిజం చెపుతాం)ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులకు జివో 60 ప్రకారం వేతనాలు పెంచాలి.మూడు నెలల పెండింగ్ జీతాలు తక్షణమే అందించాలి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి. రేవల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం జీత భత్యాలు పెంచాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు.గురువారం రేవేల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్ర పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికుల సమస్యలపై కార్మిక సర్వే నిర్వహించి అనంతరం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ మాట్లాడుతూ:-గత పాలకుల వివక్ష, ఆనాటి వైద్య శాఖ అధికారుల అలసత్వం కారణంగా రేవేల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం 30 పడకల స్థాయి నుండి 15 పడకలకు తగ్గించారని దీని ఫలితంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందకపోవడమే కాకుండా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య కూడ తగ్గిపోయిందని దీని ఫలితంగా కార్మికులపై అదనపు పని భారం పెరిగిందని ఆయన అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం 12093 రూపాయలు వేతనాలు చెల్లించాలని కానీ వెంకటయ్య ఏజెన్సీ కాంట్రాక్టర్ గత రెండు సంవత్సరాలుగా కేవలం ఎనిమిది నుంచి తొమ్మిది వేలు మాత్రమే చెల్లిస్తున్నారని అవి కూడా నెలల తరబడి పెండింగ్ లో ఉంచితే కార్మికుల జీవనం సాగేది ఎలా ప్రశ్నించారు.పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపుల్లో పారదర్శకత లేదని ఇష్టం వచ్చినట్టు కార్మికుల వాట నుండి కటింగ్ చేసిన డబ్బుల తోనే ఏజెన్సీ వాట కూడా చెల్లించినట్లు చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఆసుపత్రి కార్మికులు,నారాయణమ్మ,ఇందిరమ్మ,ఆశభీ,జహేర భీ, లక్ష్మమ్మ, లక్ష్మి దేవమ్మ,సిద్ధా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులపై దాడి సరికాదు




## - ఉద్యోగ సంఘ నేతలు

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 14 (నిజం చెపుతాం)ప్రభుత్వ ఉద్యోగుల పై దాడులు చేయడం సరికాదని ఉద్యోగ సంఘాల నేతలు అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులపై దుద్యాల మండలం లగచర్లలో జరిగిన దాడిని వనపర్తి జిల్లా ఐ .డి. ఒ.సి లో ఉద్యోగ సంఘాలు ముక్తకంఠంతో ఖండించాయి. గురువారం వనపర్తి జిల్లా ఐ.డి. ఓ. సీ ఆవరణలో రెవెన్యూ , పంచాయతీ రాజ్ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. జిల్లా కలెక్టర్ పై దాడి చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం, దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు.

# ప్రభుత్వ బడుల్లో పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లించాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్14 (నిజం చెపుతాం)గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీ రాజ్ శాఖ,ఈడబ్ల్యూఐడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి ఇప్పటికే మంజూరు అయిన వాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈడబ్ల్యూఐడీసీ శాఖకు కేటాయించిన 19 అంగన్వాడీ మరుగుదొడ్ల పనులు ఇప్పటికీ ప్రారంభనికి నోచుకోకపోవడానికి కారణమెంటని ప్రశ్నించారు. సెప్టెంబర్ నెలలో సంభవించిన వరదల కారణంగా దెబ్బ తిన్న రహదారులకు పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో వేగంగా మరమ్మతులు పూర్తి చేసి, యూసీ సమర్పించాలని సూచించారు. రోడ్ల మరమ్మత్తుల విషయంలో అలసత్వం వహించరాదని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ బడుల్లో పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు త్వరతగతిన చెల్లించేలా



చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, ఈడబ్ల్యూఐడీసీ డిఈ, ప్రణాళికా అధికారి భూపాల్ రెడ్డి, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ నవంబర్ 15 నిజం న్యూస్ నేటి బాలలే రేపటి పౌరులుని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అన్నారు.మన దేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి ఎక్కువ కాలం ప్రధానిగా సేవలు అందించారని అన్నారు.బ్రిటిష్ పాలనలో చతికిలపడ్డ దేశాన్ని తనదైన దార్శనికత, ముందుచూపుతో పురోగతి దిశగా నడిపించారని 1889 నవంబర్ 14న పుట్టిన నెహ్రూకు పిల్లలన్నా,గులాబీలన్నా అమితమైన ప్రేమ అని అన్నారు.అందుకే భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు.నెహ్రూ ఎక్కడికెళ్లినా.. పిల్లలను వెతికి మరీ ఆప్యాయంగా పలకరించేవారు. వారికి కానుకలను ఇచ్చి ఉత్సాహపరిచేవారు. ప్రధాని కాకముందు స్వతంత్ర పోరాటంలో భాగంగా ఆయన పలుమార్లు జైలు జీవితం అనుభవించారు. పిల్లలంటే ఎంతో ఇష్టమైన నెహ్రూకు తన కుమార్తె ఇందిర అంటే ఎనలేని అభిమానం. అందుకే ఆయన జైలు గోడల మధ్య నుంచి ఆమెకు అనేక ఉత్తరాలు రాసేవారు.స్వతహాగా రచయిత అయిన నెహ్రూ తన కుమార్తెకు రాసిన ఉత్తరాల్లో బోలెడు మంచి సంగతులు చెప్పేవారు. పిల్లలు ఎలా ఉండాలి? ఎలాంటి విషయాలు నేర్చుకోవాలి? సమాజంలో మంచి, చెడులను ఎలా గ్రహించాలి? సమస్యలను ఎలా అధిగమించాలి తదితర అంశాలను కూలంకషంగా వివరించేవారు.నెహ్రూ నింపిన ఉత్సాహం, ధైర్యంతోనే ఇందిర 'ఉక్కు మహిళ'గా రూపొందారని,ప్రధానిగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని దేశాన్ని ముందుకు నడిపారు. తన కుమార్తె ఇందిరకు నెహ్రూ రాసిన ఉత్తరాలు నేటి తరానికి పాఠాలయ్యాయి. ఆయన చెప్పిన ఆ మంచి మాటలు మనం ఎప్పటికీ ఆచరించదగినవే అని అన్నారు. పిల్లలకు కూడా పండిట్ నెహ్రూ అంటే వల్లమానిన ప్రేమ. ఆయణ్ని ముద్దుగా 'చాచా నెహ్రూ', 'చాచాజీ' అని పిలుచుకుంటారు.1964లో నెహ్రూ మరణించిన తర్వాత ఆయన పుట్టిన రోజును 'బాలల దినోత్సవం'గా నిర్వహించాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందని అందుకే నాటి నుంచి నవంబర్ 14 ను బాలలే దినోత్సవంగా జరుపుకొంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు మంగీలాల్,జి.కవిత,లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు,సందీప్, ఆదిలక్ష్మి,సారిక విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టీ యు సి ఆధ్వర్యంలో..ఆర్ జీ-1 జనరల్ బాడీ సమావేశం

రామగుండం నవంబర్ 14 (నిజం చెపుతాం) ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ కే. సదానందం ఆధ్వర్యంలో ఐఎన్ టి యు సీ ఆర్జీ-1 జనరల్ బాడీ సమావేశం.ముఖ్య అతిథులుగా హాజరైన రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ మరియు సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు.తేదీ 13-11-2024, బుధవారం స్థానిక గోదావరిఖని లో జరిగిన ఆర్జీ-1 జనరల్ బాడీ సమావేశం లో ముఖ్య అతిథిలుగా హాజరైన రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కా న్ సింగ్ మరియు తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్,మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధన యూనియన్ బలోపేతం కోసం ప్రతి ఒక్క నాయకులు పని చేయాలని కోరారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడిన తరువాత పెండింగ్ లో వున్న అనేక హక్కులు సాధించామని అన్నారు. ముఖ్యంగా కార్మికుల సమిష్టి కృషి పలితంగా ఎన్నడూ లేని విధంగా అత్యధిక ఉత్పత్తి , లాభాలు సాధించటమే కాకుండా కార్మికుల కోసం డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35-40 ఏళ్ల పెంపు, రామగుండం లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్లు , ఒడిసా లో నైని ప్రాజెక్టు నిర్మాణం,స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు, కోటి రూ.ప్రమాద భీమా, స్థానికులకే 80% ఉద్యోగాలు,సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం, బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకం వంటి అనేక కార్యక్రమాలు చెప్పటామని సింగరేణి కార్మికులకు గతంలో కన్నా ఎక్కువ 796 కోట్లు లాభాలు ఇవ్వటం తో పాటు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు,శ్రీధర్ బాబు, కృషి పలితంగా కాంట్రాక్టు కార్మికుల కి కూడా లాభాలలో నుండి 5,000 రూ. ఇప్పించామని. అలాగే భవిష్యత్ లో కూడా రామగుండం లో 1000 క్వార్టర్లు తో, గేటెడ్ కమ్యూనిటీని తరహా నిర్మాణాలు చేపడతామని అలాగే కార్మికుల చిరకాల వాంఛ అయినా..ఐటీ మినహాయింపు,సొంత ఇంటి కళ వంటి వాటి అమలు పై కృషి చేస్తున్నామనితెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-1 బ్రాంచ్ నుండి 400 మంది హాజరు కాగా నాయకులు ధర్మపురి,వంగ లక్ష్మీపతి గౌడ్, వడ్డేపల్లి దాస్, వికాస్ కుమార్ యాదవ్, కొత్త సత్యనారాయణ రెడ్డి ,ఆరేపల్లి శ్రీనివాస్, గడ్డం కృష్ణ , పోచయ్య , గంద్ర దామోదర్, సమ్మయ్య యాదవ్, అన్వేష్, శారద, మల్లికార్జున్, జగన్మోహన్, గుండేటి శ్రీనివాస్,ఎదులాపురం శ్రీనివాస్,బేబీ శ్రీనివాస్, మంద రమేష్,పుట్ట రమేష్ , సంపత్, ఆంజనేయులు, సిరిపురం నర్సయ్య,



రాజేశం,సదానందం, అశోక్, మురళి, ఆంజనేయులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**- ఘనంగా అభయ ఆంజనేయస్వామి శంకుస్థాపన.**

ఏటూరునాగారం నవంబర్14 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు లక్ష్మణ్ బాబుమాట్లాడుతూఏటూరునాగారంమండలంలోఅన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ప్రజల శ్రేయస్సు కొరకు 45 ఫీట్ల విగ్రహాన్ని జాతీయ రహదారి వెంట నిర్మించే తలపెట్టామన్నారు జాతీయ రహదారి 163 రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరిగి వాహనదారులు మరణించడం ప్రమాదాల బారిన పడటం జరుగుతుంది. అవన్నీటికి నిర్మూలించాలని ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది .ఆంజనేయ స్వామి: సనాతన ధర్మం యొక్క బలమైన ప్రతిబింబంఆంజనేయ స్వామి, సనాతన ధర్మంలో అత్యంత ప్రజాదరణ పొందిన దేవతల్లో ఒకరు. హనుమాన్‌గా కూడా పిలువబడే ఆయన, శ్రీరామచంద్రుని అత్యంత భక్తుడు మరియు అనుచరుడు. ఆయన శక్తి, బలం, భక్తి మరియు తెలివితేటలకు ప్రతీక. ఆంజనేయ స్వామి, సనాతన ధర్మం యొక్క అనేక ముఖ్యమైన విలువలను ప్రతిబింబిస్తారు.ఆంజనేయుడు స్వామి ఎందుకు ప్రత్యేకం? లి భక్తి యొక్క ప్రతిరూపం: ఆంజనేయ స్వామి తన ఈశ్వరుడైన శ్రీరామచంద్రునిపై అపరిమితమైన భక్తిని కలిగి ఉన్నాడు. ఆయన భక్తి, సనాతన ధర్మంలో భక్తి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.శక్తి మరియు బలం: ఆంజనేయుడు స్వామి అపారమైన శక్తి మరియు బలానికి ప్రతీక. ఆయన తన శక్తిని ఎల్లప్పుడూ ధర్మాన్ని కాపాడటానికిఉపయోగించాడు.తెలివితేటలు: ఆంజనేయ స్వామి అత్యంత తెలివైన వ్యక్తి. ఆయన వేదాలు, శాస్త్రాలు, ఆయుర్వేదం వంటి అనేక శాస్త్రాలలో ప్రావీణ్యం సంపాదించాడు సేవా భావం: ఆంజనేయుడు స్వామి ఎల్లప్పుడూ ఇతరులకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటాడు. ఆయన సేవా భావం, సనాతన ధర్మంలో సేవ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.ఆంజనేయుడు స్వామి సనాతన ధర్మంలో ఏమి నేర్పుతాడు భక్తి యొక్క శక్తి: భక్తి ద్వారా ఏదైనా సాధించవచ్చు అని ఆంజనేయుడు స్వామి నేర్పుతాడు ధర్మాన్ని కాపాడాలి: ధర్మం మన జీవితంలో అత్యంత ముఖ్యమైన విషయం అని ఆంజనేయుడు స్వామి నేర్పుతాడు.శక్తిని సానుకూలంగా ఉపయోగించుకోవాలి: తన శక్తిని ఎల్లప్పుడూ ధర్మాన్ని కాపాడటానికిఉపయోగించినట్లు, మనం కూడా మన శక్తిని సానుకూలంగాఉపయోగించుకోవాలి. లి జ్ఞానం అనేది శక్తి: జ్ఞానం అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం అని ఆంజనేయుడు స్వామి నేర్పుతాడు.సేవ చేయడం ఆనందం:ఇతరులకు సేవ చేయడం అనేది



అత్యంత పవిత్రమైన కార్యం అని ఆంజనేయుడు స్వామి నేర్పుతాడు. అని లక్ష్మణ్ బాబు గారు వివరించారుఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆంజనేయ స్వామి మాల దారులు ప్రజా ప్రతినిధులు మహిళలు భక్తులు పాల్గొనడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు



ఏటూరునాగారం నవంబర్14 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కును పర్వతాల లాలయ్య కి అందజేసిన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు కుమార్,సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, భూక్య జంపన్న,మాజీ ఎంపీపీ అంతటి విజయ నాగరాజు,ప్రదీప్ బాబు,తాడూరి రఘు, వలి బాబా, దన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్రబాబు,చిన్ని కృష్ణ,షఫీ ,వావిలాల పోషాలు, జాడి భోజరావు,కాకులమర్రి భాస్కర్ బాబు, కన్నెబోయిన రాజు యాదవ్ ,మాదరి రామయ్య , ఖాతా యాదగిరి సత్యం దడిగల సమ్మయ్య, నాగ సాగర్,తీగల సమ్మయ్య, ఎం పెల్లి రాజు, చంద్రమౌళి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ చదువుకుని మంచి జీవితాన్ని పొందాలి

**- గ్రంథాలయం చదువల నిలయం.**
**- ప్రతి రోజూ పుస్తకాలు చదవడంఅలవాటు చేసుకోవాలి.**
**- పేదవారీగా పుట్టినందుకు సంతోషించాలి.**
**- పిల్లల దినోత్సవానికి ప్రత్యేక ఉంది.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)నవంబర్14 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో/గ్రంథాలయం చదువల నిలయంఅని, ప్రతి రోజూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలనీ, జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా పిల్లల దినోత్సవం జరుపుకోవడానికి ప్రత్యేకత ఉందని, ప్రతి ఒక్కరు చదువుకొని మంచి జీవితాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లైబ్రరీ కార్యాలయంలో 57వ జాతీయ గ్రంథాలయం దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు జరిగే వివిధ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు బానోతు రవిచంద్ర తో కలిసి జ్యోతి ప్రజలను చేసి వారోత్సవాలను ప్రారంభించారు. జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదవారి కుటుంబంలో పుట్టినందుకు పిల్లలు సంతోషించి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలనీ సూచించారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయంలో దేశంలోని ప్రజలు కడుపేదరికంలో ఉంటూ తినడానికి తిండి దొరకక అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో జవహర్లాల్ నెహ్రూ పిల్లలు చదువుకోవడానికి పలు కార్యక్రమాలను ప్రారంభించడంతో ఈరోజు పిల్లల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు 22 సంవత్సరాల లోపు ఉన్నత చదువులు చదివి మంచి జీవితాన్ని ఎంచుకోవాలని, చిన్నతనంలో ఎవరికి ఏమి తెలియదని పుస్తక పఠన ద్వారానే అన్ని విషయాలు తెలుసుకోగలుగుతారని సూచించారు. మంచి అవకాశాలను వృధా చేసుకోకుండా మంచి మనిషిగా మెదులుతూ పదిమందికి సహాయపడే కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలు తమ తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని అన్నారు. తాను సైతం ఒక చిన్న పల్లెటూరు గ్రామంలో జన్మించాలని తమ తల్లిదండ్రులు పూజ సామాగ్రి అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న సమయంలో పాత పుస్తకాలను ముందు వేసుకుని పలు విషయాలు తెలుసుకొని నేడు ఈ స్థాయికి చేరుకున్నానని పిల్లలకు గుర్తు చేశారు. తమ తల్లిదండ్రులు సైతం పెద్దగా చదువుకోలేదని తాను చిన్నప్పటి నుండే ఇంగ్లీష్ మాట్లాడుకోవడం నేర్చుకున్నానని, మంచి చదువులు చదివితే ఏదైనా సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. తాను చదువుకుంటున్న సమయంలో విద్యా బోధన చేయడానికి ఇలాంటి అవకాశాలు లభించకపోయేదని, నేడు ఉన్నత చదువులు చదువుకోవడానికి అనేక అవకాశాలు మెరుగుపడ్డాయని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయ భవనం నూతన హంగులతో నిర్మించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థినీ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అలివేలు, ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది, యువతి, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర వాహనాలని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎగ్జిక్యూటివ్ మేనేజర్ రాజు కుమార్



నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 14 (నిజం న్యూస్ ) మండలకేంద్రంలో 108,102,1962 ఆంబులెన్సులను జిల్లా మేనేజర్ రాజు కుమార్ గురువారం తనిఖీ చేశారు. వాహనాల్లో వైద్య పరికరాలను, వాటి పనితీరును పరిశీలించారు. అంబులెన్స్ లో రికార్డులను, మందులను పరిశీలించి వాహనాలను తరుచుగా మెయింటనెన్స్ చేయించుకోవాలన్నారు. ప్రజలకు అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండి సేవాలందించాలని సూచించారు. ప్రమాద బాధితులు, అనారోగ్య పీడితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో 102 కెప్టెన్ లు మధు, నాగరాజు , 1962 సిబ్బంది, 108 సిబ్బంది ఈ ఎం టి అనిల్ కుమార్ తో పాటు పైలట్ లు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల ధర్నా.

ఏటూరునాగారం(ములుగు) నవంబర్14 నిజం చెపుతాం న్యూస్ బ్యూరో: విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ని, అడిషనల్ కలెక్టర్ లింగయ్య నాయక్ ని మరియు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ని మరియు ఇతర ఉద్యోగుల మీద తేదీ 11 :11: 2024న వికారాబాద్ లో జరిగిన దాడిని ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ మరియు సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు ములుగు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ కలెక్టర్ పైన జరిగిన దాడిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అందరి పైన జరిగిన దాడిగా అభివర్ణిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉద్యోగులకు భరోసానిస్తూ ప్రభుత్వం బాధ్యత తీసుకొని భద్రత కల్పించాల్సిందిగా వారు కోరారు. దాడిలో పాల్గొన్న దోషులను కఠినంగా శిక్షించాలని, ఉద్యోగుల జోలికి వస్తే సహించేది లేదని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో జెఎసి బాగాసామ్య సంఘాల నాయకులైన లిపోలురాజు టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు, ఎమ్ సంపత్ రావు, టీజీవో ములుగు జిల్లా అధ్యక్షులు, వేం యాకుబ్ రెడ్డి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, రవికాంత్ సిపిఎస్ అసోసియేషన్ అధ్యక్షులు, మేడి చైతన్య టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి, కె.జీవన్ కుమార్ టి జి ఓ




అసోసియేషన్ కార్యదర్శి, ఆర్ రామకృష్ణ టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్, బి అప్పలనాయుడు , పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు పిట్టల రవి, ఇరిగేషన్ ఫోరమ్ అధ్యక్షులు టీ ప్రదీప్, నాలుగవ తరగతి ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు గుగులోతు రమేష్, మరియు టీఎన్జీవో ఉపాధ్యక్షులు ఏ కుమారస్వామి, గడ్డం రమాదేవి, కే యుగేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రావు, రాంగోపాల్, మేఘన, జయసింత సౌమ్యారెడ్డి, శ్రీవాణి, ఇందిరా, కవిత, జయ, శైలజ, ఇందిరా ప్రియదర్శిని, రబ్బానీ భాష, ప్రశాంత్, నాగార్జున, శ్రీనివాస్ స్వామి, యశ్వంత్ కుమార్, రఘు ప్రసాద్ రాజు, రాజ్ మహమ్మద్, శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.ఉద్యోగులకులి భద్రత లికల్పించాలి ధర్నా అనంతరం ఉద్యోగులంతా కలిసి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ భద్రత కల్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్, దివాకర టిఎస్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నోట్స్ బుక్స్ పంపిణి




చెన్నరావు పేట రిపోర్టర్ నవంబర్ 14(నిజం చెపుతాము ) మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల బోజెర్వుగ్రామంలో పండిత జవహర్ లాల్ నెహ్రూ 136వ జన్మదిన వేడుకలను బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది పిల్లలు చక్కటి వేశధారణలతో ఆకట్టు కోవడమే కాకుండా నెహ్రూ) గురించి వివరించిన ఉపన్యాసములు అందరిని మంత్ర ముగ్దులను చేసినారు. అంతకు ముందు జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ఆనందకరమైన బాల్యాన్ని అందివ్వడం' అంశం పై చర్చించడం తోపాటు, "పిల్లల కనీస అభ్యసన సామర్థ్యాలను విద్యార్థులచే ప్రదర్శించడం జరిగింది. అంతేగాక పాఠశాల అభివృద్ధికై తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందివ్వాలని హె ఎం కోరడం జరిగింది. అనంతరం పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బి . వీరన్న స్వంత ఖర్చుతో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్, పెన్నులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ఛైర్పర్సన్ ఎండీ .యాకూబీ, ప్రధానో పాధ్యాయల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి వచన కవితల పోటీలో ఉప్పరపల్లి విద్యార్థి హరిప్రియకు ద్వితీయ బహుమతి

చెన్నారావు పేట్ రిపోర్టర్ నవంబర్ 14(నిజం చెపుతాము )తెలంగాణ సాహిత్య అకాడమీ మరియు తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వచన కవితల పోటీలలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కల్లెపు హరిప్రియ ద్వితీయ బహుమతి సాధించారు.గైడ్ టీచరుగా ఉప్పరపల్లి ఆంగ్ల ఉపాధ్యాయురాలు కొండి మాధవి వ్యవహరించారు. వీరిద్దరిని హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో



ఈరోజు జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కవి అందెశ్రీ ,తెలంగాణ సాహిత్య నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల నగదు బహుమతి, సర్టిఫికెట్, జ్ఞాపికతో సత్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వచన కవిత పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కళ్ళెపు హరిప్రియను మరియు గైడ్ టీచర్ కొండి మాధవిని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, రాగి శశిధర్, కె సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, వర్దెల్లి సతీష్



కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న అభినందించారు.

# మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో ములాఖత్,చర్లపల్లి జైల్ వద్ద మీడియా సమావేశం

### - తన్నీరు హరీష్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్నవంబర్ 14 (నిజం చెబుతాం) రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన మీద, సోకాల్డ్ ప్రజాపాలన మీద ప్రజల తిరుగుబాటు ప్రారంభం అయ్యింది.మా భూముల మాకు కావాలని ఆ ప్రాంత ప్రజలు కొన్ని నెలలుగా పోరాటం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు పిలిచి మాట్లాడటం లేదు.గూండాలతో, పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారు.ఓటు వేసి గెలిపిస్తే బాగు పడతాం అని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొట్టారు, లగచర్ల గ్రామ ప్రజల మీద కర్కశంగా వ్యవహరిస్తున్నావు కట్టుబట్టలతో ఊళ్లు వదిలి పారిపోయేలా చేసినవుప్రతిపక్ష నాయకుడిగా బాధ్యత నిర్వర్తించే ప్రయత్నం నరేందర్ రెడ్డి చేసిండు,కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి అబద్దాలు చెబుతున్నరుపోలీసులు ఒకే ఒక్క సారి ఫోన్ వచ్చిందని చెబుతున్నరు ప్రజా తిరుగుబాటు నుంచి తప్పించుకోలేరు రాష్ట్రంలో ఎవరు తిరుగుబాటు చేసినా బీఆర్ఎస్ కుట్ర అంటున్నడు,అశోక్ నగర్ లో విద్యార్థులు తిరగబడితే బీఆర్ఎస్ కుట్ర అంటరు,రైతులు రోడ్ల మీదకు వస్తే బీఆర్ఎస్ కుట్ర అంటరుపోలీసులు రోడ్లెక్కి ధర్నాలు చేస్తే బీఆర్ఎస్ కుట్ర అంటరు గురుకుల విద్యార్థులు నిరసన చేస్తే బీఆర్ఎస్ కుట్ర అంటరుచివరకు సొంత నియోజకవర్గంలో భూముల కోసం గిరిజనులు పోరాడితే దీని వెనుక బీఆర్ఎస్ కుట్ర ఉందంటరు, ఏ వర్గాలైతే పోరాటం చేస్తున్నయో వారికి అండదండగా ఉండటం ప్రతిపక్షం బాధ్యతమీరు అణిచివేస్తున్న విద్యార్థులు, పోలీసులు, రైతులు, గిరిజనులకు మద్దతు ఇవ్వడం మా బాధ్యతవారి హక్కుల కోసం పోరాటం చేయడం మా బాధ్యత,నువ్వు చేసే తప్పులకు, నేరాలకు, అక్రమాలకు చిడుతలు వాయిస్తూ చెక్క భజన చేయాలా.పీడిత వర్గాలకు అండదండగా నిలబడటమే మా బాధ్యత మాకు ఉద్యమాలు కొత్త కాదు, అరెస్టులు కొత్త కాదు, నన్నో, కేటీఆర్ నో, మా ఎమ్మెల్యేలను అరెస్టు చేయండి కానీ అమాయక గిరిజన రైతులను అరెస్టులు చేయడం సరికాదు,మా భూమి మాకు కావాలి అని పోరాటం చేస్తే వేధిస్తరా,మీరు ఎన్ని రకాలుగా మమ్మల్ని వేధించినా మీ మోసపూరిత వైఖరి మీద బీఆర్ఎస్ చేసే పోరాటం ఆగదు. ఇదేం ప్రజాస్వామ్యం. ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం ఇస్తున్న అని చెప్పినవు. ఆరోజు మల్లన్న సాగర్ లో రెండు రోజులు నిరాహార దీక్ష చేసినవు. నీకు రక్షణ ఇచ్చినం కదా, నిన్ను అడ్డుకోలేదు, అరెస్ట్ చేయలేదు. మా లీడర్ ఆఫ్ అపోజిషన్ మా మధుసూదనాచారి గారు లగచర్లకు వెళ్తే అడ్డుకున్నవు,ఆర్ఎస్ ప్రవీణ్, కార్తీక్ రెడ్డి లను అడ్డుకున్నవు ఎంపీ అరుణ వెళ్లకుండా అడ్డుకున్నవుతొమ్మిది నెలల గర్భిణీ మీద చాతి మీద తొక్కుతూ ఇంట్లోకి వెళ్లారుఇదేనా మీరు చేసే పాలన? ఇదేనా ప్రజాపాలన? అక్రమంగా అరెస్టు చేసి నరేందర్ రెడ్డి, కేటీఆర్ మీద కేసులు పెడుతవు కావొచ్చు నిన్ను గద్దె దించడం మాత్రం ప్రజలు మరిచిపోరు హైదరాబాద్ లో 14వేల ఎకరాల్లో భూమి తయారు చేసిండు కేసీఆర్ ఫార్మాసిటీ కోసం ఉన్న భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తడట. పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నడుఆనాడు ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన నేడు రాష్ట్రంలో కనిపిస్తున్నదిఇందిరమ్మ పాలన అంటే ఇదేనా?ఫార్మా సిటీ పెట్టాలంటే గత ప్రభుత్వం సేకరించిన 14వేల ఎకరాల్లో పెట్టుకొడంగల్, జహీరాబాద్ లలో ఫార్మాసిటీ భూముల సేకరణ నిర్ణయం ఉపసంహరించుకో నీ ప్రాధాన్యం అదానీ, నీ ప్రాధాన్యం నీ అల్లుల్లుదళిత, గిరిజన, పేదల పక్షాన మేం పోరాటం చేస్తం. బీఆర్ఎస్ పార్టీ నిలబడుతది, సమాధానం చెప్పలేక కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నవు నువ్వు, కోదండరాం, దామోదర్ రాజనర్సింహ ప్రజల్ని రెచ్చగొట్టారు. ఆనాడు మీమీద కేసులు పెట్టలేదుప్రశ్నించే గొంతు కేటీఆర్ మీద కేసులు పెడతరా రిమాండ్ రిపోర్టులో ఏం రాసారో తెలియదు అన్నారు నరేందర్ రెడ్డి కేటీఆర్ ని కూడా ఇందులో ఇరికించే ప్రయత్నం చేసారు అన్నడు చదివే



అవకాశం లేకుండా తప్పుడు రిమాండ్ రిపోర్టులో సంతకం పెట్టించారు అన్నడు నాకే సంబదం లేదు, కేటీఆర్ ను ఎందుకు ఇరికించారు అని చెప్పిండు రిమాండ్ రిపోర్టుపై ఒత్తిడి చేసి సంతకం పెట్టించారు, మేజిస్ట్రేట్ ముందుకు కూడా ఇదే చెప్పాను అన్నడు.నరేందర్ రెడ్డిని జైలులో పెట్టి భూములు గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారు, ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించిన కొడంగల్ ప్రజల మీద నీ ప్రేమ ఇంతేనా రేవంత్ రెడ్డి, బడా ఫార్మా కంపెనీల మీద, నీ అల్లుడి మీద ప్రేమ ఉంది తప్ప రైతులు, గిరిజనుల మీద లేదు.బడా బడా బాబులకు భూములు కట్టబెడుతరా ముఖ్యమంత్రి ఉన్నది ఇందుకేనా?నరేందర్ రెడ్డి ధైర్యంగా ఉన్నరు, బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది మాకు న్యాయం మీద, న్యాయస్థానం మీద నమ్మకం ఉంది నిర్దోషిగా నరేందర్ రెడ్డి బయటకు రావడం ఖాయం.

# వేములవాడలో నాలుగు రోజులపాటు కటింగ్ షాపులు బంద్

### - న్యాయం జరగాలని నాయి బ్రాహ్మణుల ఆవేదన



వేములవాడ,నవంబర్ 14 (నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలో నాలుగు రోజులపాటు కటింగ్ షాపులను మూసివేస్తున్నట్లు నాయి బ్రాహ్మణ కులస్తులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మంగలి కులానికి చెందిన వ్యక్తి కాకుండా, వేరే కులానికి చెందిన వ్యక్తి కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాపును నెలకొల్పడాన్ని నిరసిస్తూ మూడు రోజులపాటు వివిధ పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నట్లు, కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాప్ నెలకొల్పడంతో మా వ్యాపారాలు దెబ్బ తినే ప్రమాదం ఉందని, ఈ నిరసన కార్యక్రమాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటున్నట్లు కులస్తులు తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి నాయి బ్రాహ్మణ కులస్తులకు న్యాయం చేయాలని, లేనియెడల న్యాయం జరిగే నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో. నాయి బ్రాహ్మణ అధ్యక్షులు గడ్డం నవీన్,ఉపాధ్యక్షులు సారంపల్లి సంతోష్, ఇన్నారం రమేష్,ప్రధాన కార్యదర్శి గంగిపల్లి చిరంజీవి, ఉప కార్యదర్శి అమృతా అనిల్, కో కార్యదర్శి వెలిచాల శ్రీకాంత్, భూమేష్, గడ్డం తిరుపతి, గంగరాజు.కళ్యాణం లక్ష్మణ్, కోత్వాల్ నరసింహులు, సూత్రం శ్రీనివాస్,గంగిపల్లి రవి, ఇన్నారం మహేష్, గడ్డం రాజు, వెలిచాల శ్రీధర్, కంది సుదర్శన్, తంగడిపల్లి భూమేష్, తంగడిపెల్లి .శ్రీనివాస్, ఇన్నారం ప్రశాంత్ వెల్డి రాజు తదితరులున్నారు.

# గాలిపేల్లి కుమార్ కి భారత సేవా రత్న జాతీయ పురస్కారం




కరీంనగర్,నవంబర్ 14 (నిజం చెపుతాం) కరీంనగర్ బొమ్మకల్ గ్రామానికి చెందిన మన గాలిపేల్లి కుమార్ కి అన్నమయ్య జిల్లా రాయచోటి లోని పిసిఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు బాలల దినోత్సవం సోమల్ రాజ్ ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ శ్రీధర్ చామకుమారి ఐఏఎస్ ఫౌండేషన్ చైర్మన్ శివరాజ్ చేతుల మీదగా స్థానిక నాయకుల సమక్షంలో భరత సేవా రత్న జాతీయ అవార్డు కుమార్ అందుకోవటం జరిగింది ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గాలిపేల్లి కుమార్ మాట్లాడుతూ భరత సేవారత్న జాతీయ అవార్డు నన్ను ఎంపిక చేసిన సోమల్ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణం నిరంతరం తాను పది సంవత్సరాల నుంచి ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వచ్చిందని తెలిపారు తనకి ఈ అవార్డు రావడం వలన తనపై మరింత బాధ్యత పెరిగిందని ఆనందం వ్యక్తం చేశారు ఈ అవార్డు రక్తదాతలకి అనేక కార్యక్రమాలు చేయుటకు సహకరిస్తున్న దాతలకి నా టీం సభ్యులకి అంకితం అని అన్నారు.

# ఘనంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం




వేములవాడ నవంబర్ 14 (నిజం చెపుతాం) పిల్లలు దేశ భవిష్యత్తుని తీర్చిదిద్దేలాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా శిశు సంక్షేమ అధికారి లక్ష్మీరాజం పేర్కొన్నారు. వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులే ఉపాధ్యాయులుగా పాఠాలను బోధించారు. అనంతరం వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేయగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వాటిని ఆయన అందించారు. ప్రతి వ్యక్తి అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, సలాం, అమీద్, శిరోమణి, రోజా తదితరు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





### - సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయం శ్రీ చైతన్య కారస్పాండెంట్ సతీష్

వెల్గటూర్ నవంబర్ 14 (నిజం చెపుతాం ) వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా ఉదయం పూట చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి చిన్నారులకు పాఠాలు బోధించారు. మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరు లను ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ చిన్నారులు వారి భయం పోగొట్టుకోవడానికి ఈ బాలల దినోత్సవం ఎందుకంటే పిల్లలు ఉపాధ్యాయులుగా మారి స్వయం పాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది, వారు పాఠశాలలోఈ రోజూ ప్రధానోపాధ్యాయులుగా సహస్ర, ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా పిల్లలకు చాలా చక్కగా నృత్యాలు నేర్పించారని, ఉపాధ్యాయులను కొనియాడారు. తదనంతరం బాలల దినోత్సవం సందర్భంగా పాల్గొన్న విద్యార్థులకు ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహస్ర వారికి బహుమతులు అందజేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరు లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎండి. శహిదోద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ ఎ. జ్యోతి, రాజేష్, శ్రావణి, అంజలి, కార్తీక, సమత, మంజు భార్గవి, శ్రీలేఖ, మల్లీశ్వరి, వి. శిరీష, అనూష, మమత,జి. శిరీష, స్వప్న, సాహితి, వనజ, రజిత, అండాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై రజిత పరమేశ్వర్ రెడ్డి విస్తృత పర్యటన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ నవంబర్ 14 (నిజం చెబుతాం) ఉప్పల్ సూర్యనగర్ నగర్ కాలనీ లో సమస్యలు తెలుసుకున్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి సూర్యనగర్ వాసులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలపై చర్చించారు. అనంతరం బస్తి లో జరుగుతున్న డ్రైనేజీ పైపు లైన్ నిర్మాణ పనులను రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. డ్రైనేజీ పైపు లైన్ నిర్మాణంలో ఏర్పడిన సాంకేతిక సమస్యలపై వెంటనే వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి పనులు సజావుగా సాగేలా చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యనగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్,మూర్తి ,దీక్షిత్,శర్మ రత్నం లింగం పల్లి రామకృష్ణ ,దేవి రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,అలుగుల అనీల్ కుమార్, కంచెమీద శ్రీనివాస్ ,అన్వర్ పశ ,బోడిగా మలేష్ ,భాస్కర్ రెడ్డి , జనగాం రామకృష్ణ ,చింతకింది శ్రీనివాస్ ,ఫకీర్ ,కృష్ణ పాల్గొన్నారు

# వ్యవసాయ క్షేత్రం లో వరి పంట కోత ప్రయోగం




వెల్గటూర్ నవంబర్ 14(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామంలో బోడకుంటి అశోక్ వ్యవసాయ క్షేత్రంలో వరి పంట కోత ప్రయోగం చేపట్టడం జరిగింది . 5%శ%5ఎం (పొడవు %ఇ% వెడల్పు) వరి పొలములో 13.540 కిలోల దిగుబడి రావడం జరిగింది(సన్నపు రకాలు ). పంట కోత ప్రయోగాల ద్వారా ఆ గ్రామం లో పంట దిగుబడి సుమారుగా అంచనా వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి సాయి కిరణ్ ,ఇన్చార్జి ఎ.ఇ.ఓ. లావణ్య ఎన్.ఎస్.ఓ. సూపర్వైజర్ శంకరాచారి, రైతులు పాల్గొన్నారు.

# నియోజకర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్,నవంబర్ 14 (నిజం చెబుతాం) ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.కాప్రా డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ లో 20 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి గారితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ,ఏ ఈ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో వేములవాడ ఆలయ మాస్టర్ ప్లాన్, అభివృద్ధి పై జరిగిన సమావేశం



### - దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

వేములవాడ నవంబర్ 14 నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ ధర్మాదాయ కార్యకలాపాల పైనిర్వహించిన కొండా సురేఖ ఆధ్వర్యంలో వారి చాంబర్లో వేములవాడ దేవాలయం మాస్టర్ ప్లాన్,అభివృద్ధి కార్యకలాపాల పైనిర్వహించిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ %ఽ% వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కమీషనర్ హనుమంతు, వేములవాడ ఈవో వినోద్, పలువురు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా అధికారుల పై దాడులను నిరసిస్తూ.. హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు ఉద్యోగుల నిరసన




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/హైదరాబాద్, నవంబర్ 14 (నిజం చెబుతాం) తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ హైదరాబాద్ జిల్లా శాఖ టి జి ఈ జె ఎ సి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్ పై, జిల్లా అధికారులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ టిజిఈజేఏసీ హైదరాబాద్ జిల్లా శాఖ తరపున గురువారం హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ దాడి ప్రజాస్వామిక విలువలకు చేటని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రజా సేవకుల రక్షణ కొరకై ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం ద్వారా దాడులు చేసిన వారిని కఠినంగా కఠినంగా శిక్షలు విధించాలి. ఈ కార్యక్రమంలో టి ఎన్ జి ఓ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎమ్ హుస్సేనీ ముజీబ్, టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, వంగ రవీందర్ రెడ్డి, గౌతమ్, బి శ్యాం, మధుసూదన్ రెడ్డి, గోల్కొండ సతీష్, తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమం టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్ విక్రమ్ కుమార్, ఏమే ఖాదర్, జి. ఆశన్న, కే ఆర్ రాజ్ కుమార్, కే శ్రీకాంత్, హరికృష్ణ పంతులు, డాక్టర్ కే విద్యాసాగర్, వెంకటరమణారెడ్డి, డాక్టర్ ఎన్ సురేందర్, కురాడి శీను ఏంజులా రెడ్డి, ఉమా రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

# సిఎంఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి










మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 14 (నిజం చెబుతాం ) డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన 55 మంది లబ్ధిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా 26 లక్షల 08 వేల 500 రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నీ అందరూ సద్వినియోగ పరుచుకోవాలని ఆయన అన్నారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చెక్కులను తొందరగా వచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ , గంధం నాగేశ్వర్ రావు , మహేష్ గౌడ్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండీఏ భగాయత్ లే అవుట్ లో వీధి దీపాల కోసం రూ.34లక్షల నిధులు మంజూరు

## - జోనల్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 14( నిజం చెబుతాం)ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లో వీధి దీపాల మరమ్మతులకు రూ.34లక్షల నిధులు మంజూరు చేయించినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. భగాయత్ హెచ్ఎండిఏ లే అవుట్ లో వీధి దీపాల నిర్వహణ వ్యవస్థ సక్రమంగా లేదు. గతంలో హెచ్ఎండిఏ అధికారులు సైతం వీధి దీపాల నిర్వహణపై దృష్టి సారించలేదు. ఈ నేపథ్యంలో కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఇదే విషయాన్ని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్ దృష్టికి గురువారం తీసుకెళ్లారు. వీధి దీపాల మరమ్మతులు, ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు, విరిగిన, కూలిన స్తంభాల పునరుద్ధరణ, కేబుల్స్, ఇతర మరమ్మతులకు సంబంధించి ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ తక్షణమే రూ.34లక్షల నిధులను మంజూరు చేశారు. దీంతో రజితపరమేశ్వర్ రెడ్డి జోనల్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ భవన్లో ముఖ్య నాయకుల సమావేశం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ నవంబర్ 14 (నిజం చెబుతాం) గురువారం తెలంగాణ భవన్లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న మాజీ మంత్రులు మహమ్మద్ అలీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.. ఈ సమావేశం లో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టి నిర్బంధించి మా గొంతు నొక్కాలనే ప్రయత్నం చేసినా భయపడేది లేదు.. వెనకకు తగ్గే ప్రసక్తే లేదు.రేవంత్.. నీ అవినీతి, వైఫల్యాలు, చేతగాని తనాన్ని ఎండగడుతూనే ఉంటాం. మా భూములు ఇవ్వం అని పేద గిరిజన రైతులు గళమెత్తితే దౌర్జన్యంగా జైలుకు పంపిస్తారా ? ఇది బ్రిటిష్ ప్రభుత్వమా ? నిజాం ప్రభుత్వమా ? భూ సేకరణ జరిగినా అక్కడ కంపెనీ రాదని రేవంత్ మీద రైతులకు నమ్మకం లేకనే కొడంగల్లో భూ సేకరణకు ఒప్పుకోవడం లేదు. ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ బీఆర్ఎస్ ప్రశ్నిస్తూనే ఉంటుంది. కేసులకు భయపడేది లేదు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసుకున్నా మా బీఆర్ఎస్ పోరాటం ఆగదు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై రాష్ట్రంలో ఎవరు తిరుగుబాటు చేసినా అది బీఆర్ఎస్ కుట్ర అంటున్నడు రేవంత్.మీరు అణిచివేస్తున్న విద్యార్థులు, పోలీసులు, రైతులు, గిరిజనులకు మద్దతు ఇవ్వడం, వారికి అండదండగా ఉండటం ప్రతిపక్షంగా మా బాధ్యతపీడిత వర్గాల హక్కుల కోసం పోరాటం చేయడం మా బాధ్యత మాకు ఉద్యమాలు కొత్తేమి కాదు అరెస్టులు కొత్తేమి కాదు జైలు కొత్త కాదు.. నువ్వు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తూనే ఉంటామని తెలియజేశారు..

# రైతులకు సంకెళ్లు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## - రైతులపై కేసులు పెడితే సహించేది లేదు. దళిత గిరిజనులకు అన్యాయం చేస్తే ఖబర్దార్ అని హెచ్చరిస్తున్నా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 14 (నిజం చెబుతాం) లగచర్ల, పోలేపల్లి, హకీంపేట గ్రామాల్లో 1350 ఎకరాల భూ సేకరణ చేయాలని గత 8 నెలలుగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది ఈ 1350 ఎకరాలతో పాటు మరో 15 వందల ఎకరాల భూమి సేకరించాలని [illegible] తెలుస్తోంది,తొలుత అసైన్డ్ భూములను బెదిరించి సేకరించే ప్రయత్నం చేశారు, భూమిని రైతును వేరు చేస్తే తల్లిని పిల్లను వేరు చేసినట్లు అవుతోంది,అనేక రకాలుగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారురేవంత్ రెడ్డి.. సొంత నియోజకవర్గంలో బలవంతంగా కలెక్టర్ ను పంపి భూ సేకరణ చేసే ప్రయత్నం చేశార అనేక మంది రైతులను హింసించారు.. ఇంటర్నెట్ నిలిపివేశారు రైతులను కలిసే ప్రయత్నం చేస్తే స్థానిక ఎంపీ డీకే అరుణకు అడ్డుకున్నారు సిఎం సోదరుడు తిరుపతి రెడ్డినీ మాత్రం భారీ కాన్వాయ్ తో ఎలా పంపిస్తారు? ఒక్క రోజులో రైతులు రెచ్చగొడితే రెచ్చిపోరు.. బాధ ఉంటేనే బయటికి వస్తారు. ముచ్చర్లలో ఫార్మా సిటీ భూసేకరణ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేత కోదండ రెడ్డి ఉద్యమం చేశారు. 19 వేల ఎకరాలు సేకరించాలని టార్గెట్ పెట్టీ 14 వేల ఎకరాలు సేకరించారు. అసైన్డ్ భూమి 8 లక్షలకు, పట్టా భూమి 18 లక్షలకు తీసుకున్నారు. ఇప్పుడు దాని విలువ 3 కోట్లు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముచ్చర్లలో భూమి రైతులకు తిరిగి ఇచ్చేస్తుందని అనుకున్నాం అధికారం తలకెక్కినప్పుడు ఏం చేస్తున్నారో అర్థం కాకపోవచ్చు అధికారమదంతో రేవంత్ కళ్ళు నెత్తికెక్కాయి, హైడ్రా ఒక డ్రామా దందా చేయడానికే మూసీ ప్రాజెక్టు అని తేలిపోయింది, అధికారులు బాసుల మాట వింటే.. తర్వాత పనిష్మెంట్ తప్పదు, భూముల సేకరణకు వస్తే తన్ని తరిమాలని గతంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు, ప్రైవేట్ డ్రగ్ కంపెనీలు భూములు కొనలేని స్థితిలో ఉన్నారా ? పెద్ద కంపెనీలకు భూమి సేకరించి పెట్టడానికి మీరు ఏమైనా బ్రోకర్లామల్టీ నేషనల్ కంపెనీలకు ఇప్పటికే చాలా మాఫీ చేస్తున్నారురైతులకు బేడీలు వేశారని గతంలో మాట్లాడిన వాళ్ళే. మళ్ళీ గిరిజన రైతులను బేడీలు వేసి జైల్లో పెట్టారుబీజేపీ నేతృత్వంలో లగచర్ల పర్యటిస్తాం. లగచర్లలో ఏ కంపెనీ వస్తుందో కలెక్టర్ కే క్లారిటీ లేదు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో బాలల దినోత్సవం అలరించిన కూచిపూడి నృత్యాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ నవంబర్ 14 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ మినీ శిల్పరామం లో బాలల దినోత్సవము పురస్కరించుకొని ఏంపీతేత్రే లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది, కాసుల ఐశ్వర్య మౌనిక శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. కాసుల ఐశ్వర్య శిష్య బృందం పుష్పాంజలి, నారాయణతే ,మహా గణపతిమ్ , శ్రీరామ చంద్ర, మూషిక వాహన , జతిస్వరం, మొదలైన అంశాలను ఇందు, శ్రీయ, నిత్యా, వర్షిత, నాగ గీతికా, అధ్య, అనన్య, మొదలైన వారు ప్రదర్శించారు. నటరాజ డాన్స్ అకాడమీ కుమారి మౌనిక నర్సింగ రావు శిష్య బృందం నమశ్శివాయతే, అయిగిరినందిని, సతులారా చూడరేయ్, శ్రీ కృష్ణ కారణామృతం, జగదానంద కారక మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. పాల్గొన కళాకారులూ వాణి విన్యా, హర్షిత, హర్షిని, సుకృతి, సంవిక, అద్వైతిక, నక్షత్ర మహిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతుల కల్పన కు నిధులు మంజూరు చేయాలి

## - పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీని కోరిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి.



శేరిలింగంపల్లి, నవంబర్ 14 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ చెందిన సీనియర్ నాయకులు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సి సి రోడ్డు,యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని కోరారు.దీనికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని,గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లి తండా వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీరాములు, సీనియర్ నాయకులు రాజు నాయక్, శ్రీనివాస్, రఘురాం రెడ్డి,కట్టెల శ్రీను, శ్రీనివాస్, మురళీ మోహన్ చౌదరి, రమేష్,నరేందర్ యాదవ్, యేసు దాస్ కలియ నాయక్, కృష్ణ, ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం..





గండిపేట్, నవంబర్ 14 (నిజం చెపుతాం): బాలల దినోత్సవం సందర్భంగా గుడిమల్కాపూర్ డివిజన్ భోజగుట్టలోని శివాజీ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. బాలల దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దేవర వంశి, ప్రభుత్వ బస్తీ దవఖాన డాక్టర్ భరత్, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ముస్తఫా, పాఠశాల ప్రిన్సిపల్ ప్రకాష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించారు

## - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసిన
## - ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి
## - నియోజకవర్గ కార్యదర్శి అక్కెనపల్లి నాగేంద్రబాబు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: నవంబర్ 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం, విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ ను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి, వినతిపత్రం అందజేసి వారితో మాట్లాడుతూ, అశ్వాపురం మండలంలో జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, అలాగే,బీసీ హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, అలాగే నెల్లిపాక బంజర ప్రభుత్వ ఉన్నత పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, ఖాళీగా ఉన్న పిటి ఉపాధ్యాయులను నియమించాలని, అశ్వాపురం మండలం ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఆట స్థలం కేటాయించాలని వారిని కోరారు, శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు వారు సానుకూలంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు,రామ్, రమేష్, రఘు, వెంకట్, వినోద్, రామకృష్ణ, విష్ణు,తదితరులు పాల్గొన్నారు..

# విద్యా సంస్థల సమీపంలో రోడ్డు ప్రమాదాలు అరికట్టుటకు తగు చర్యలు తీసుకోవాలి

## - తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య

భద్రాచలం నవంబర్ 14 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:విద్యాసంస్థల సమీపంలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా బారికాడ్లు ఏర్పాటు చేసి తగు రక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య సూచించారు.గురువారం ఆయన భద్రాచలం పట్టణంలోని నన్నపనేని మోహన్ జడ్పీ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ సమీప రహదారిని పరిశీలించి భద్రాచలం సిఐకి పలు సూచనలు సలహాలు చేశారు.స్కూల్స్ విడిచి పెట్టే సమయంలో ఇసుక లారీలను ఆంధ్రప్రదేశ్ సరిహద్దు వద్ద ఆపే విధంగా చర్యలు గైకొన వలసిందిగా సీఐ సంజీవరావుని ఆదేశించారు. గతంలో పలు పాఠశాలల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించిఈసందర్భంగాసిఐదృష్టికి'పొదెం'తీసుకొచ్చారు.ట్రాఫిక్క్రమబద్ధీకరణకుట్రాఫిక్.పోలీసులునిత్యం.పహారాకాయాలని ,రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు చేపట్టాలని కోరారు. ప్రమాద రహిత భద్రాచల పుణ్యక్షేత్రంగా టెంపుల్ సిటీని తీర్చిదిద్దాలని సూచించారు.

# నెహ్రూను స్మరించుకుంటూ రహమత్ నగర్ డివిజన్ లో ఆయన పుట్టినరోజు వేడుకలు



జూబ్లీహిల్స్ నవంబర్ 14 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం భారత తొలి ప్రధాని జయంతిని పురస్కరించుకుని రహమత్ నగర్ డివిజన్లోని ఎస్పీఆర్ హిల్స్ వద్ద కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సీఎన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నెహ్రూ చేసిన విశేష కృషిని ఆయన 14 ఏళ్ల ప్రధానిగా నిస్వార్థంగా దేశానికి సేవ చేశారని గుర్తు చేశారు దేశ స్వాతంత్ర్య పోరాటం కోసం తన ఆస్తులను అమ్మిన నెహ్రూ అద్భుతమైన త్యాగా%శీ% అని సీఎన్ రెడ్డి చెప్పారు ప్రతి ఒక్కరూ నెహ్రూ అడుగుజాడల్లో నడవాలని దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు చిన్నారులకు మిఠాయిలు పంచి బాలల దినోత్సవాన్ని బాల్ దివాస్గా పిలుచుకునే శుభాకాంక్షలతో కార్యక్రమం ముగిసింది ఈ వేడుకల్లో డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారు.

# రహమత్ నగర్ డివిజన్లో నీటి కష్టాలు త్వరలో తీరనున్నాయి



జూబ్లీహిల్స్ నవంబర్ 14 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్లోని ఎస్పిఆర్హిల్స్లో ఈరోజు కార్పొరేటర్ సిఎన్రెడ్డి వాటర్ రిజర్వాయర్ ట్రయల్ రన్ను ప్రారంభించారు రహమత్ నగర్ డివిజన్ నివాసితులు ఎదుర్కొంటున్న నీటి కొరత సమస్యలను పరిష్కరించడానికి హామీ ఇస్తుంది ట్రయల్ రన్ ఆ ప్రాంతానికి స్థిరమైన నీటి సరఫరాను నిర్ధారించే దిశగా కీలకమైన దశను సూచిస్తుంది ఈ కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు హాజరై ఐక్యత పోరాటానికి మద్దతు తెలిపారు డివిజన్ వాసుల చిరకాల నీటి కష్టాలకు త్వరలో స్వస్తి చేకూర్చేందుకు నీటి నిల్వలు కల్పిస్తామని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి హామీ ఇచ్చారు.

# తాగి వాహనం నడిపిన ఏసీపీ సుమన్ కుమార్ అరెస్ట్



జూబ్లీహిల్స్ నవంబర్ 14 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధురా నగర్ డివిజన్ లో దిగ్భ్రాంతికరమైన సంఘటనలలో సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ బుధవారం రాత్రి హైదరాబాద్లోని మధురా నగర్లో సాధారణ డ్రైవ్ అండ్ చెక్ ఆపరేషన్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నారు సివిల్ డ్రెస్సులో వామనం నడుపుతూ వస్తున్న ఆయన వాహనాన్ని పోలీసులు ఆపారు బ్రీత్ ఎనలైజర్ ముందు ఊదమన్నారు దానికి ఆయన సహకరించకుండా నిరాకరించారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు తాను కూడా పోలీసు డిపార్ట్మెంట్ అంటూ వారిపై మండిపడ్డారు ఎంతకీ ఆయన బ్రీత్ ఎనలైజర్ ముందు ఊదకపోవడంతో వారు లా అండ్ ఆర్డర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు అక్కడికి చేరుకున్న పోలీసులు సుమన్ కుమార్ని అదుపులోకి తీసుకున్నారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ



షాద్ నగర్ నిజం చెపుతాంనవంబర్ 14 అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు పంపిణీ చేశారు. కొత్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి మండలానికి సంబంధించిన 34 మంది లబ్ధిదారులకు 13,08,500 రూపాయల చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు పట్టణ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కొత్తూరు మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి నందిగామ మండల అధ్యక్షుడు జంగా నరసింహులు, మాజీ ఎంపీటీసీలు కుమార స్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, కొత్తూరు ఎంపీడీవో , కొత్తూరు తాహసిల్దార్, ఉమ్మడి మండలానికి సంబంధించిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నవంబర్ 20 నుండి పియంహెచ్ వర్కర్ల నిరవధిక సమ్మె

**- సెమ్మెకు అండగా నిలవాలని**
**- రాజకీయపార్టీలు ప్రజాసంఘాలకు విజప్తి**

భద్రాచలం నవంబర్ 14 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నవంబర్ 20వ తేదీ నుండి పి ఎం హెచ్ హాస్టల్ అవుట్సోర్సింగ్ వర్కర్లనిరవధికసమ్మెజరుగుతుందనితెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రకటించింది . పెండింగ్ వేతనాల కోసం 8 రోజులుగా ఐటిడిఏ వద్ద రిలేనిరాహారదీక్షలు.నిర్వహించినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాలేదని పేర్కొన్నారు. జిల్లాలోని ముగ్గురుగిరిజన ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేసి వేతనాల సమస్య పరిష్కారానికి మంత్రితో మాట్లాడాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని చెప్పినప్పటికీ వారు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించాలని సిఐటియు విమర్శించింది. ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచడానికి సమ్మె తప్ప మరొక మార్గం లేదని అందుకే 20వ తేదీ నుంచి సమ్మె చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ మనెమ్మకు సమ్మెనోటీస్ అందజేశారు.




8వ రోజు దీక్షల సందర్భంగా ఐటీడీఏ ముందు ఖాళీ కంచాలతోధర్నానిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి మాట్లాడుతూ ప్రభుత్వానికి గిరిజన కార్మికుల ఆకలి బాధలు పట్టడం లేదని విమర్శించారు .20వ తేదీ నుండి జరుగుతున్న నిరవధిక సమ్మెలో జిల్లాలోని 22 పోస్టుమెట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులందరూ పాల్గొంటున్నారని తెలిపారు. 22 హాస్టల్లో వంటలు పూర్తిగా బంద్ అవుతాయని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిసమ్మెకు.దారితీసిందని తెలిపారు20 నుండి జరిగే సమ్మెకు జిల్లాలోని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ,ఆదివాసి సంఘాలు, విద్యార్థి ,యువజన సంఘాలు మద్దతు తెలియజేయడంతో పాటు అండగా నిలవాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది. అవుట్సోర్సింగ్ కార్మికులు న్యాయమైన పోరాటానికి డైలీ వేజ్ వర్కర్లు కూడా మద్దతు ఇవ్వాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది. సమ్మె విజయవంతం కోసం రేపటి నుంచి కార్మికులందరూ పనిచేయాలని నిర్ణయించారు. వేతనాలు లేకుండా గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని సిఐటియు విమర్శించింది. వేతనాలు చెల్లించకుండా సాగుతున్న వెట్టిచాకిరి నుండి విముక్తి కోసమే సమ్మె చేస్తున్నామని తెలిపారు. బకాయి వేతనాలు చెల్లించడంతోపాటు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600 జీతం ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కారం చేసేంతవరకు సమ్మె కొనసాగుతుందని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు నకరికంటి నాగరాజు, హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామ, అన్వర్, జయ. తిరుపతమ్మ, శీను, స్వరూప లక్ష్మి ,భద్రమ్మ ,మున్నా, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే.. రేపటి పౌరులు..






**- ఎం ఈ ఓ. పివి. రమణ**

చర్ల నవంబర్ 14 (నిజం న్యూస్) మండల పరిధిలోని తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి.ఎం ఈ ఓ ప్రధానోపాధ్యాయులు పి.వి. రమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . నేటి బాలలే రేపటి పౌరులని , విద్యార్థులందరూ వారి హక్కులను - బాధ్యతల నెరిగి బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించినాయి. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ అమల, ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు టి. జ్యోతి, జయమ్మ , ,మంజులవాణి, తురుమెళ్ళ కళ్యాణి యాదగిరి, సురేష్ బాబు , పి.డి.శ్రీను పాల్గొన్నారు.

# డిసిసి భద్రాద్రి కొత్తగూడెం క్యాంపు కార్యాలయంలో



**- ఘనంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు**

భద్రాచలం నవంబర్ 14 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణంలోపాల్గొన్న తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాంపు కార్యాలయం భద్రాచలం లో డిసిసి అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర యువ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య అధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ ప్రధమ ప్రధానమంత్రి శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు...

**- వారోత్సవాలు ఉత్సాహ భరితంగా సాగాలి**
**- అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు**
**- అభినందించిన కలెక్టర్**
**- ఘనంగా జ్యోతి ప్రజ్వలన, చిత్రపటాలకు పూల మాలలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: నవంబర్ 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలని, ఆ దేవాలయాలపై ఆధారపడి చదువులు సాగించిన వారి జీవితాలు సుంధరమయంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా విచ్చేసిన ఆయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత, గ్రంథాలయాల పితామహుడు ఎస్ఆర్ రంగరాజన్, చాచా నెహ్రూ చిత్రపటాలకు పూల మాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానభాండా గారాలని చెప్పారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని వారోత్సవాలు జరిపించుకోవడం అభినందనీయమని అన్నారు. వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం ఉత్సాహ భరితమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల నుండి పెద్ద ఎత్తున చిన్నారులు హాజరు కావడం అభినందనీయమని, వారంతా పుస్తకాల విలువను తెలుసుకోవాలని, పుస్తక పఠనం ద్వారా జీవన విధానం, బ్రతుకు చిత్రం మారుతుందని చెప్పారు. చదువొక్కటే మనిషి మనుగడను మార్పు చేస్తుందని తెలిపారు. పుస్తకాల్లోని తెల్లని కాగితాల్లో ఉండే అక్షరాలను సాధారణంగా లెక్క పెట్టక, ఆకాశంలోని నక్షత్రాల వంటి వెలుగు చుక్కలుగా చూడాలని, ఆ అక్షర నక్షత్రాలే తలరాతలను మార్చి జీవితాలను వెలిగిస్తాయన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో గానీ ఓ మంచి పుస్తకం చదవడం వదులుకోవద్దని భావించాలని చెప్పారు. వారోత్సవాలను పురస్కరించుకుని వలు కార్యక్రమాలు రూపకల్పన చేశారని, వాటిని తూచా తప్పకుండా నిర్వహించి చిన్నారుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసి ప్రోత్సహించాలని, తద్వారా వారిలోని మేధాశక్తి పెంపొంది దేశానికి ఉపయోగపడటమే కాకుండా, సమాజ జాగృతి వరుస్తారని తెలిపారు. పిల్లలు చదువుల్లో పోటి తత్వం, ఆలోచన శక్తి పెరిగే విధంగా మార్పు తెచ్చేందుకు ఈ వేదిక ద్వారా ప్రయత్నించాలని సూచించారు. వారోత్సవాల నిర్వహణ ఏర్పాట్లు మంచిగా ఉన్నాయని, వేదికతో పాటు వీక్షకులకు అనువైన వాతావరణాన్ని కల్పించేందుకు సిబ్బంది కృషి చేయడం అభినందనీయం అన్నారు. అనతరం వివిధ పాఠశాలల నుండి వచ్చిన చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనను చూసిన కలెక్టర్ వారిని అభినందిస్తూ ఆటోగ్రాఫ్ ఇచ్చారు. అంతా చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆకాంక్షించారు. నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని, అన్ని మౌలిక



వసతుల కల్పనకు కృషి చేస్తామని చెప్పరు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శేషాంజన స్వామి, గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథ పాలకురాలు జి మణి మృదుల, జిల్లాలోని గ్రంథపాలకులు మధు బాబు, వంశీ, జానీ, వాణి, రుక్మిణి,గీత తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సలెంట్ భాషా హై స్కూల్ లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

**- ముఖ్య అతిథిగాఇ. బయ్యారం సిఐ వెంకటేశ్వర్ రావుఎస్సై రాజకుమార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం విశిష్ట అతిథులుగా పినపాక ఎం.ఇ.ఓ నాగయ్య ఇ. బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ , కరకగూడెం ఎస్సై రాజేందర్ ఎక్సలెంట్ విద్యా సంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ కరస్పాండెంట్ ఖాదర్ హాజరైనారు పినపాక మండలం ఇ.బయ్యారం క్రాస్ రోడ్డు లోని ఎక్స్ లెంట్ భాషా హైస్కూల్లో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఇ. బయ్యారం సిఐ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.... విద్యార్థిని విద్యార్థులు చదువుని కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. ఇష్టపడి చదువే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకొని , క్రమశిక్షణతో దానికి అనుగుణంగా చదివి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు కరోనా అనంతరం విద్యార్థులు సెల్ ఫోన్ కు ఎక్కువగా ఆకర్షితులయ్యారని, దానివలన మంచి కంటే చెడు ప్రభావం పిల్లలపై ఉంటుందని అన్నారు. కావున విద్యార్థులను సెల్ఫోన్ వాడకానికి దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు ఈ వేడుకలకు విశిష్ట అతిధులుగా హాజరైన పినపాక ఎం.ఇ.ఓ. నాగయ్య మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాలైన పినపాక, కరకగూడెం మరియు మంగపేట మండలాలలోని పేద విద్యార్థులకు ఎక్సెంట్ విద్యా సంస్థలు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా సాధారణమైన విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు ఈ వేడుకలకు ఇ. బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ , కరక గూడెం ఎస్సై రాజేందర్ మరియు ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ విశిష్ట అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు అనంతరం గత నాలుగు రోజుల నుండి బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించగా విజయం సాధించిన విద్యార్థులకు అతిథుల ద్వారా బహుమతులను అంద చేశారు ఈ వేడుకలలో విద్యార్థుల యొక్క నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తరువాత ఎక్సలెంట్ విద్యా సంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ మరియు డైరెక్టర్లు కలిసి పాఠశాలలోని బోధన




మరియు బోధ నేతర సిబ్బందిని శాలువాతో సత్కరించి బహుమతులను అందించారు.

# ప్రజాదరణ చూసి ఓర్చుకోలేకనే ఎమ్మెల్యే పాయం పై సోషల్ మీడియాలో పోస్ట్ లు

**- మూడు పదవులు వున్నా గత ఐదు సంవత్సరాలలో 100 కోట్ల బ్రిడ్జ్ పనులు ఎందుకు మొదలు పెట్టలేదు**
**- మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: నవంబర్ 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు 100 కోట్ల అంచనాతో పర్ణశాల నుండి రాయిగూడెం వంతెను అప్పటి ప్రభుత్వం తో పోరాడి మంజూరు చెపిస్తే ఆ తర్వాత గెలిచిన నువ్వు ప్రభుత్వానికి లాలూచి పడి ఇక్కడ ప్రజల అవసరాలను మరిచి ఇప్పుడు ప్రజల మానాభిమానాలని మీ అధినాయకుడు కేసిఆర్ కు తాకట్టుపెట్టి బ్రిడ్జి పనులు మొదలుపెట్టియలేని నాయకుడివి నువ్వు అయుండి ఇప్పుడు ఎమ్మెల్యే పాయం ను విచక్షణ లేకుండా పోస్ట్ లు పెడితే ఊరుకునే పనిలేదు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కబ్జా చేసిన నీకు ఏనాటికైనా శిక్ష తప్పదు త్వరలోనే కార్యాలయాన్ని కూడా స్వాధీనం చేసుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయి సీఎం రేవంత్ రెడ్డి అన్న మాట కూడా నిలబెట్టు కొనే విధంగా మీ కిళ్లకు వాతలు పెట్టే సమయం దగ్గర లోనే వుంది అని మండిపడ్డారు 11 నెలల కాలంలోనే అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి నిత్యం ప్రజల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకి చేరవేస్తూ అనునిత్యం ప్రజా సమస్యలు తీరుస్తూ వారినుండి వచ్చే ప్రజాధరణ చూసి ఓర్చుకోలేక వాళ్ళ ఉనికి కోసం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పినపాక ఎమ్మెల్యే పై సొల్లు పోస్ట్ లు పెట్టి పైశాచిక ఆనందం పొందడం విడ్డూరంగా ఉంది పాయం దమ్ము ఏంటో, శాసన సభ, పార్లమెంట్, ఎన్నికల్లో చూపించారు ఇంకా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ, పాయం దమ్ము ఏంటో చూద్దాం కాస్కో ఖబద్దార్ కాంతారావు అని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు శివ సైదులు, మండల సీనియర్ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, కూచుపూడి బాబు, రహీమ్ పాషా, మహిళా అధ్యక్షురాలు కూరపాటీ సౌజన్య, గాండ్ల సురేష్, గుడిపూడి కోటేశ్వరరావు, పెనుగొండ సాంబ శివ రావు,తరుణ్ రెడ్డి, మదడి రాజేష్,గణేష్ రెడ్డి, జీవీ, మానస, ఆదిలక్ష్మి



తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులు కు రాజకీయఅవకాశం కల్పించాలి

**- భద్రాచలంలో రజక వృత్తిదారుల సంఘం సదస్సు విజయవంతం**

భద్రాచలం నవంబర్ 14 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రజక వృత్తిదారుల సంఘం భద్రాచలం పట్టణ కమిటీ రజక వృత్తిదారుల సంఘం సదస్సు రాజమండ్రి వెంకటేశ్వర్లు, గుడిపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి రజక వృత్తిదారుల సంఘం జిల్లాఅధ్యక్షులు కార్యదర్శులు ముదిగొండ రాంబాబు చిటికెన ముసలయ్య పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్ల.ఏ బి.సి.డి.వర్గీకరణ చేయాలిరజక వృత్తిదారులసంఘంగాడిమాండ్ చేసినారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణను సంపూర్ణ గా బలపరుస్తూరజక వృత్తిదారులందరినీగుర్తించి కులగణను చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్ల ఏ,బి,సి,డి వర్గీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిగొండ రాంబాబు చిటికెన ముసలయ్య ప్రభుత్వని విజ్ఞప్తి చేశారు.గ్రామపంచాయతీ, మండల పరిషత్తు,జిల్లా పరిషత్తు, మున్సిపాలిటీలో వివిధ రకాల ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యం నోచుకోని తరగతుల వారుసుమారుగా 65 కులాలు ఉన్నాయని, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లలో ఉన్న వర్గీకరణ ప్రకారం స్థానిక సంస్థల రాజకీయ రిజర్వేషన్లు కూడా అమలు చేసే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని కోరారుఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వ రజకులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి, రజకుల పై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, సాంఘిక బహిష్కరణ, ఆత్యాచారులు అరికట్టాడనికి "ప్రత్యేకరక్షణచట్టం చేయాలనీ,బి.సి (ఏ) రిజర్వేషన్ పరిరక్షింనకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలి రజక ఫెడరేషన్ కు పాలకవర్గం నియామకం చేయాలి. డిమాండ్ చేశారుఅనంతరం భద్రాచలం పాతకమిటీ రద్దుచేసినూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది నూతన కమిటీ అధ్యక్షులుగా గుడిపల్లి లక్ష్మణ్( లక్ష్మీకాంత్) రజక ప్రధాన కార్యదర్శిగా రాజమండ్రి వెంకటేశ్వర్లు రజక ఎన్నుకోవడం జరిగిందికోశాధికారిగా,అలుగునూరు వెంకన్న,సహాయ కార్యదర్శులుగా గుట్టల రామకృష్ణ రాజమండ్రి రాంబాబు,మహిళా కార్యదర్శిగా ఎడారి సంధ్య,పట్టణ కమిటీ సభ్యులుగా వడ్లకుంట సూర్యనారాయణ, జొన్నాడ నాగేశ్వరరావు ఎదురుల శ్రీను,రాజమండ్రి దుర్గ,గుర్జార్పు శ్రీను,మరియు భద్రాచలం రజక వృత్తిదారుల సంఘం








ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా గడ్డం సాంబశివ( సోషల్ మీడియా ఇంచార్జ్ ) గానూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం

**-ప్రిన్సిపల్ దొడ్డ రమేష్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: నవంబర్ 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రం లో గల రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు , వ్యాసరచన పోటీలు, క్విజ్, స్పెల్ బి , ఉపన్యాస, ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు.అనంతరం వారికి బహుమతులు అందజేశారు . పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ, విద్యార్థుల్లోనీ నైపుణ్యాన్ని వెలికి తీయాలని, అదే వారి భవిష్యత్తుకి పునాదిగా మారుతుందని అన్నారు. మాజీ ప్రధాని నెహ్రూ కు పిల్లలంటే అమితమైన ప్రేమ అనీ అందుకే ఆయన పుట్టినరోజున బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. బాల్యంలో విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతమైన మార్గంలో ఎంచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నెహ్రూ వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

